ఆంధ్రజ్యోతి
20
www.andhrajyothy.com
కామారెడ్డి
బుధవారం 16 ఆగస్టు 2017

# ప్రజా సంక్షేమమే లక్ష్యంగా.. ముందుకు




పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తూ..

మాట్లాడుతున్న విప్ గంప గోవర్ధన్

జెండాను ఎగురవేసిన విప్ గంప గోవర్ధన్

విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు

8

- జిల్లా వ్యాప్తంగా ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు
- జిల్లా కేంద్రంలోని ఇందిరాగాంధీ స్టేడియంలో అలరించిన విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు
- ఆకట్టుకున్న శకటాల ప్రదర్శన
- ఉత్తమ సేవలందించిన ప్రభుత్వ ఉద్యోగులకు ప్రశంస పత్రాలు అందజేసిన ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్
- రాష్ట్ర ఆదాయంలో సింహ భాగం ప్రజా సంక్షేమానికే
- ఆదాయ వృద్ధి రేటులో తెలంగాణ దేశంలోనే అగ్ర భాగంలో ఉంది
- వ్యవసాయరంగానికి ప్రభుత్వం పెద్దపీట
- జిల్లాలో పంట నష్టం కింద రూ.42 కోట్లు రైతులకు అందించాం
- 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్

**జిల్లాలో** అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు పోతోందని ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఇందిరాగాంధీ స్టేడియంలో నిర్వహించిన 71వ స్వాంతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ పాల్గొని జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం జిల్లా ప్రజలనుద్దేశించి మాట్లాడారు. రైతులను ప్రోత్సహించేందుకు ప్రతీ ఏటా బ్యాంకుల ద్వారా రుణాలను అందజేస్తున్నామన్నారు. ఈ ఖరీఫ్‌లో 1,05,472 మంది రైతులకు రూ. 445.99 కోట్ల పంట రుణాలు మంజూరు చేశామన్నారు. వర్షాభావ పరిస్థితుల కారణంగా పంట నష్టపోయిన 1,58,593 మంది రైతులకు రూ.42.44 కోట్ల నష్టపరిహారంగా రైతుల ఖాతాలో నేరుగా జమ చేశామన్నారు. వచ్చే ఖరీఫ్ నుంచి పంటల పెట్టుబడుల కోసం ఎకరానికి రూ.4వేల చొప్పున ప్రభుత్వం రైతుల ఖాతాలో జమ చేసేందుకు పథక రచన చేస్తున్నామన్నారు.జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు, పార్టీ కార్యాలయాల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది.

### మరుగుదొడ్ల నిర్మాణాలను
# వేగవంతం చేయాలి



- అక్టోబరు 2 నాటికి బహిరంగ మల విసర్జన రహిత జిల్లాగా మార్చాలి
- మండలాల్లో వంద శాతం మరుగుదొడ్ల నిర్మాణాలను పూర్తి చేయాలి
- హరితహారంలో నాటిన మొక్కలను ఎండిపోకుండా చూడాలి
- అధికారుల సమావేశంలో కలెక్టర్ సత్యనారాయణ

వివరాలు 3లో..

# సహకార ఎన్నికలు సకాలంలో జరిగేనా?

సహకార ఎన్నికలు ఈ సారి సకాలంలో నిర్వహించడంపై అందరిలో సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పాలక వర్గాలకు మరో ఆరు నెలలు మాత్రమే పదవీ కాలం ఉంది. ఎన్నికలు సకాలంలో జరగాలంటే ఆరు నెలల ముందు నుంచే దీనికి సంబంధించిన ప్రక్రియ మొదలు కావాల్సి ఉంటుంది. ప్రభుత్వం నుంచి ఇంత వరకు ఎలాంటి ఆదేశాలు లేకపోవడంతో ఎన్నికలు వాయిదా పడడానికే ఎక్కువ అవకాశాలు ఉన్నట్లు నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో మొత్తం 141ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ఉన్నాయి. వీటిలో రెండు మత్స్య సహకార సంఘాలు కూడా ఉన్నాయి.

- ప్రస్తుత పాలకవర్గాల పదవీ కాలం ఆరు నెలలే..
- ఇంత వరకు ప్రారంభంకాని ప్రక్రియ
- వాయిదాకే ఎక్కువ అవకాశం
- ఆసక్తిగా ఎదురుచూస్తున్న అధ్యక్షులు, పాలకవర్గ సభ్యులు

9



లింగంపేటలోని సహకార సంఘ భవనం

# ఉత్తమ సేవలకు ప్రశంస పత్రాల అందజేత



డీఆర్‌డీఏ పీడీ చంద్రమోహన్‌రెడ్డికి ప్రశంస పత్రం అందజేస్తున్న ప్రభుత్వ విప్, ఎంపీ, కలెక్టర్

71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లాలో ఉత్తమ సేవలందించిన వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు, సిబ్బందికి ప్రభుత్వ విప్ గంప గోవర్దన్, ఎంపీ బీబీ పాటిల్, కలెక్టర్ సత్యనారాయణ మంగళవారం ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ శేత్వారెడ్డి, జేసీ సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

\- ఆంధ్రజ్యోతి, కామారెడ్డి



జంగం బాల్‌రాజు, ఎంఆర్ఐ | సోమేశ్వర్, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి | మధుశ్రీ, డీఎంహెచ్‌వో | నాగేంద్రయ్య, జేడీఏ | పూర్ణిమా, మత్స్యశాఖ ఏడీ | రవీందర్, తహసీల్దార్ | సుధాకర్‌రెడ్డి, తహసీల్దార్ | పద్మారావు, తహసీల్దార్ | పవన్‌కుమార్, నయాబ్ తహసీల్దార్ | గంగాధర్, నయాబ్ తహసీల్దార్ | సృజన, ఎక్సైజ్ ఎస్సై



సాయన్న, ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ | శివరాం, ఫైర్ చీఫ్ ఇన్‌స్పెక్టర్ | శోభన్, ఎస్సై స్పెషల్ బ్రాంచ్ | సంతోష్‌కుమార్, ఎస్సై | శ్రీకాంత్‌రెడ్డి, ఎస్సై | నర్సింహారావు, ఆర్ఎస్సై | కిషన్, ఆర్‌అండ్‌బీ డీఈఈ | నాగరాజు, డీఈ, ఎన్‌పీడీసీఎల్ | నాగేశ్వర్, ఏఈ | నగేష్, సీనియర్ ఇన్‌స్పెక్టర్, జిల్లా సహకార శాఖ | వెంకటేశ్వర్లు, డీఈఈ, ఇరిగేషన్



మధుకర్, ప్రభుత్వ జేఆర్ ప్రిన్సిపాల్ | లక్ష్మీబాయి, ప్రిన్సిపాల్ గురుకుల పాఠశాల, తాడ్వాయి | సురేందర్‌రెడ్డి, ఉపాధ్యాయుడు గురుకుల పాఠశాల, భిక్కనూరు | నాగేశ్వర్‌రావు, గురుకుల పాఠశాల పీడీ, ఉప్పల్‌వాయి | మానస వీణ, ఇంగ్లీష్ ఉపాధ్యాయురాలు, ఎక్లార | శివకుమార్, జిల్లా డిప్యూటీ స్టాటికల్ అధికారి | మహిజదేవి, డిప్యూటీ స్టాటికల్ ఆఫీసర్ | సుజాత, వెటర్నరీ లైవ్‌స్టాక్ ఆఫీసర్ | డాక్టర్ రమేష్, వెటర్నరీ అసిస్టెంట్ | సుధా, సివిల్ సర్జన్, కామారెడ్డి | సుజాత, సివిల్ అసిస్టెంట్ సర్జన్



వెంకటేశ్వర్‌రెడ్డి, వ్యవసాయాధికారి, బాన్సువాడ | సంతోష్‌కుమార్, వ్యవసాయాధికారి, ఎల్లారెడ్డి | శ్రీనివాస్‌రెడ్డి, ఏఈవో, అడ్లూర్‌ఎల్లారెడ్డి | జీవై ప్రభాకర్, ఏఈవో, సదాశివనగర్ | రజిత, ఏఈవో, అన్నారం | లక్ష్మీకాంత్‌రెడ్డి, ఏఈవో, మద్నూర్ | రాజాగౌడ్, ఏఈవో, అన్నసాగర్ | దయానంద్, ఏఈవో, గుండెనెమ్లి | రాజ్‌గోపాల్, మహిళ సంక్షేమ శాఖ కార్యాలయ సూపరింటెండెంట్, | సంజీవరెడ్డి ప్రధానోపాధ్యాయుడు సంగమేశ్వర్ | నర్సింహారావు, జిల్లా విద్యా శాఖ కార్యాలయ అసిస్టెంట్ డైరెక్టర్



మధుసూదన్‌రెడ్డి, ఎక్సైజ్ కానిస్టేబుల్ | నాగలక్ష్మీ కానిస్టేబుల్ | రాజేశ్వరి, కానిస్టేబుల్, దేవునిపల్లి | టి. లక్ష్మణ్‌రావు, కానిస్టేబుల్, భిక్కనూరు | మురళీమోహన్, కానిస్టేబుల్, బీబీపేట్ | నంద, కానిస్టేబుల్, నాగిరెడ్డిపేట్ | మురళీకృష్ణ, హెడ్‌కానిస్టేబుల్, బాన్సువాడ | రాజునాయక్, కానిస్టేబుల్, దేవునిపల్లి | రాఘవేంద్రచారి, కానిస్టేబుల్, దేవునిపల్లి | ఆంజనేయులు, హెడ్‌కానిస్టేబుల్, దేవునిపల్లి | రాంచందర్, హోంగార్డు, కామారెడ్డి



సునీల్‌కుమార్, హోంగార్డు | సిద్ధిఖీ, కానిస్టేబుల్, ఎస్పీ కార్యాలయం | రాజు, జూనియర్ అసిస్టెంట్, భిక్కనూరు | లింగం, ఆఫీస్ సబార్డినేట్ కలెక్టరేట్, | వాణికుమారి, జూనియర్ అసిస్టెంట్, నాగిరెడ్డిపేట | మాధవి, సీనియర్ అసిస్టెంట్, బాన్సువాడ | కె. అపర్ణ, జూనియర్ అసిస్టెంట్, కామారెడ్డి | టి. శివప్రసాద్, మైనింగ్ శాఖ జూనియర్ అసిస్టెంట్, కామారెడ్డి | శ్రీధర్‌రెడ్డి, మెప్మా మున్సిపల్ కార్యాలయం, కామారెడ్డి | మంజుల, ఏపీవో, పిట్లం | కె. భోజరాం, హాస్టల్ వార్డెన్, కామారెడ్డి



మహ్మద్ గౌస్ రవాణ శాఖ ఆఫీస్ సబార్డినేట్ కామారెడ్డి | సుధాకర్, ఏరియా కో-ఆర్డినేటర్, బాన్సువాడ | దేవేందర్, వీఆర్ఏ, మాచారెడ్డి | దేవుజా, డీపీఆర్వో కార్యాలయ టైపిస్టు, కామారెడ్డి | స్వరూప, డీఆర్‌డీఏ కార్యాలయం | ఎన్. రాజేందర్, అటెండర్, కామారెడ్డి | రజినీ, వీఆర్వో, ఇబ్రహీంపేట్ | సి. నారాయణ, నయాబ్ తహసీల్దార్, బాన్సువాడ | ప్రవీణ్‌కుమార్, నయాబ్ తహసీల్దార్ కలెక్టరేట్

# బహిరంగ మలవిసర్జన రహిత జిల్లాగా ప్రకటించేలా చూడాలి

● కలెక్టర్ సత్యనారాయణ


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

**కామారెడ్డి:** అక్టోబర్ 2వ తేదీ వరకు బహిరంగ మలవిసర్జన రహిత జిల్లాగా ప్రకటించేలా చూడాలని మండల ప్రత్యేకాధికారులను కలెక్టర్ సత్యనారాయణ అదేశించారు. మంగళవారం కలెక్టరేట్ జనహీత భవన్‌లో మండల ప్రత్యేకాధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. మండలాల్లో వంద శాతం మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేయాలన్నారు. గాంధారి, జుక్కల్, పిట్లం, లింగంపేట మండలాల్లో ఐహెచ్‌ఎల్ నిర్మాణాలను వేగవంతం చేయాలని అదేశించారు. 323 గ్రామ పంచాయతీలకు 10 ఓడిఎఫ్ గ్రామాలు ఉండగా అప్పటి నుంచి ఇప్పటి వరకు 112 గ్రామ పంచాయతీలు ఓడిఎఫ్ గ్రామాలుగా ప్రకటించబడ్డాయన్నారు.ప్రభుత్వం నుంచి వేతనం తీసుకునే ప్రతీ ఒక్క ఉద్యోగి ఎనిమిది రోజుల్లో మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేయాలని లేనిచో చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. హరితహారం కార్యక్రమంపై మాట్లాడుతూ మొక్కలను ఎండిపోకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. హరితహారం కార్యక్రమంలో వివిధ శాఖల వారికి ఇచ్చిన లక్ష్యాన్ని సమిక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన పీడీ చంద్రమోహన్‌రెడ్డి, ఎంఆర్ఐ బాల్‌రాజు, స్టాస్టికల్ అధికారి శివకుమార్‌లను కలెక్టర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో జేసీ సత్తయ్య, డీఆర్‌వో మణిమాల, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ వెంకటేశ్వర్లు ఇతర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కోదండరాం యాత్రను అడ్డుకోవడం అప్రజాస్వామికం

● సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు పశ్య పద్మ

**కామారెడ్డిటౌన్:** ప్రజల కోసం జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరాం చెపట్టిన అమర వీరుల స్ఫూర్తియాత్రను కేసీఆర్ ప్రభుత్వం, టీఆర్ఎస్ నాయకులు అడ్డుకోవడం అప్రజాస్వామికమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు పశ్య పద్మ విమర్శించారు. మంగళవారం సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రజాస్వామ్య పద్ధతిలో యాత్ర, సభలు నిర్వహించుకుంటే వీధిరౌడీల్లా టీఆర్ఎస్ నాయకులు అడ్డుకుని సభపై దాడులు చేసి జేఏసి నాయకులను చితకబాధడం సిగ్గుచేటన్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నేరవేల్చాల్సింది పోయి ప్రభుత్వాన్ని నిలదీస్తున్న ప్రతీ ఒకరిపై దాడులు చేయించడం సరికాదన్నారు.ఇక రాష్ట్ర ప్రభుత్వానికే ప్రజలే సరైన బుద్ధి చెబుతారన్నారు. నిరుద్యోగులు, అన్ని వర్గాల ప్రజలు అసంతృప్తితో ఉన్నారని,రానున్న ఎన్నికల్లో కేసీఆర్‌కు పథనం ఖాయమని ఆరోపించారు. ఎన్నికల సందర్భంగా కేంద్ర ప్రభుత్వం సంవత్సరానికి 2కోట్లు ఉద్యోగాలు వేసి మంచి రోజులు ఇస్తామన్న మోదీ ఉద్యోగాలను, మంచిరోజులను మరిపోయి విదేశాలపోన్న తిరుగుతున్నాడని విమర్శించారు. కామారెడ్డి మున్సిపల్ కార్యాలయం ముందు విద్యార్థి సంఘాల నాయకులపై దాడులకు పాల్పడి గాయలపాలు చేసిన టీఆర్ఎస్ నాయకులపై క్రిమినల్ కేసులను నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి వీఎల్ నర్సింహారెడ్డి, సహాయకార్యదర్శి దుబాస్‌రాములు, కార్యవర్గ సభ్యులు బాల్‌రాజు, దశరత్, సుధాకర్‌రెడ్డి, వెంకట్‌గౌడ్, భానుప్రసాద్, రాజశేకర్, నవీన్, తదితరులున్నారు.



మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యురాలు పశ్యపద్మ

# కలెక్టరేట్ భవనంలోకి మారిన డీఎంహెచ్‌వో కార్యాలయం

● ప్రారంభించిన కలెక్టర్ సత్యనారాయణ

**కామారెడ్డిటౌన్:** కామారెడ్డి జిల్లా వైద్యాధికారి(డీఎంహెచ్‌వో) కార్యాలయం కలెక్టరేట్ భవనంలో మంగళవారం జిల్లా కలెక్టర్ సత్యనారాయణ ప్రారంభించారు. నూతన జిల్లా ఏర్పడిన్నప్పటి నుంచి దేవునిపల్లి పీహెచ్‌సీ భవనంలోనే ఇన్నాళ్లుగా డీఎంహెచ్‌వో కార్యాలయ పాలన సాగింది. అ భవనం దూరంగా ఉండటం, సరిగ్గా రోడ్డు లేకపోవడం ఇలా తీవ్ర ఇబ్బందులు ఉండటంతో కలెక్టర్ ఆదేశాలతో కలెక్టరేట్ భవనంలోని మార్చారు. ఈ కార్యక్రమంలో జేసీ సత్తయ్య, డీఎంహెచ్‌వో డాక్టర్ మధుశ్రీ తదితరులున్నారు.


డీఎంహెచ్‌వో కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్

# బాన్సువాడలో దొంగల బీభత్సం

● నాలుగు ఇళ్లలో చోరీకి పాల్పడ్డ దొంగలు

**బాన్సువాడ :** బాన్సువాడ డివిజన్ కేంద్రంలో దొంగల బీభత్సం మొదలైంది. తాళం వేసిన ఇళ్లు ఉంటే చాలు చోరీ జరగక తప్పదు. పోలీసులు రాత్రి వేళలో పెట్రోలింగ్ నిర్వహించిన దొంగలు విరుచుకుపడుతున్నారు. బాన్సువాడ పట్టణంలో వరుస దొంగతనాలతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. మంగళవారం తెల్లవారు జామున బాన్సువాడ పట్టణంలోని చైతన్యకాలనీ, ఎన్‌జివోస్ కాలనీలలో దొంగలు నాలుగు ఇళ్లలో చోరీకి పాల్పడ్డారు. తాళం వేసి ఉన్న ఇండ్లే టార్గెట్ చేస్తూ రెక్కీ నిర్వహించి చోరీకి పాల్పడుతున్నారు.పట్టణంలోని చైతన్య కాలనీకి చెందిన శివకుమార్‌గౌడ్, పయ్యావుల సుదర్శన్ ఇంట్లో మంగళవారం తెల్లవారు జామున తాళం ఉండడంతో గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తాళాలు పగులగొట్టి ఇంట్లోకి చోరబడి ఇంట్లో ఉన్న బంగారు,వెండి ఆభరణాలతో పాటు చీరలను సైతం అపహరించుకుపోయారు. ఈ విషయాన్ని స్థానికులు ఇంటికి తాళం పగులగొట్టిన దృశాల్యను చూసి వెంటనే ఎస్సై చంద్రశేఖర్‌కు సమాచారం అందించారు. హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని ఇంటి యజమానులతో, బాధితులతో చోరీ వివరాలను అడిగి తెలుసుకున్నారు. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం ఎస్ఐ విచారణలో అపహారణకు గురైన వస్తువులు 1తులం,2గ్రా. బంగారం, 10తులాల వెండి పట్టగోలుసులు, 7 గ్రా. వెండితో పాటు, 10 చీరలు అపహారించుకుపోయినట్లు ఎస్సై తెలిపారు. అదేవిధంగా పట్టణంలోని ఎన్‌జివోస్ కాలనీలో రిటైర్డ్ హెచ్‌ఎం నారాయణరెడ్డి ఇంటికి తాళం ఉండడంతో దుండగులు చోరికి పాల్పడ్డారు. ఇంట్లో వస్తువులు ఏమీ లేకపోవడంతో ఎలాంటి చోరీ జరగలేదని తెలిపాడు. అదేవిధంగా ఎన్‌జీవోస్ కాలనీలో బాల్‌రాజ్‌గౌడ్ ఇంట్లో అద్దెకు ఉండే ఇంటికి తాళం ఉండడంతో తాళాలు పగులగొట్టి చొరబడి వస్తువులను చిందరవందర చేశారని, ఎలాంటి వస్తువులు అపహారణకు గురి కాలేదని వారు తెలిపారు. పట్టణంలో రాత్రి వేళల పోలీసులు పెట్రోలింగ్ నిర్వహించిన సమయంలో ఎలాంటి దొంగతనాలు జరగడం లేదని పోలీసులు ఒక కాలనీ నుంచి మరోక కాలనీకి వెళ్లిన సమయంలో చోరీకి పాల్పడుతున్నట్లు పోలీసులు పేర్కొంటున్నారు.బాధితుల నుంచి రెండు ఫిర్యాదులు వచ్చాయని వారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చంద్రశేఖర్ తెలిపారు.



బీరువాలో వస్తువులను చిందరవందరగా వేసిన దొంగలు

# అమరనాథ్ యాత్ర బాధితుడిని పరామర్శించిన ప్రభుత్వ విప్

**కామారెడ్డిటౌన్:** నెల రోజుల క్రిత్రం జరిగిన అమరనాథ్ యాత్ర ప్రమాద సంఘటనలో తీవ్రంగా గాయపడిన మద్దికుంట బుగ్గరామ లింగేశ్వర ఆలయం అర్చకుడు ప్రభాకర్‌ను మంగళవారం ప్రభుత్వ విప్ గంప గోవర్దన్, జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్‌షిందేలు పరామర్శించారు. పట్టణంలోని సాయిఫిజియోథేరపీలో చికిత్స పొందుతున్న ప్రభాకర్ ఆరోగ్య క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన భార్యకు తీవ్ర గాయలు కావడం చాలా బాధకరమన్నారు.కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు వైద్యులు మౌనికామోరే తదిరులున్నారు.


ప్రభాకర్‌ను పరామర్శిస్తున్న ప్రభుత్వ విప్ గంప గోవర్దన్

## ••• ప్రాజెక్టుల సమాచారం •••




| | గరిష్ఠ మట్టం (అడుగుల్లో) | ప్రస్తుత మట్టం (అడుగుల్లో) | గరిష్ఠ నిల్వ (టీఎంసీల్లో) | ప్రస్తుత నిల్వ (టీఎంసీల్లో) | నీటి చేరిక (క్యూసెక్కుల్లో) | విడుదల (క్యూసెక్కుల్లో) |
|---|---|---|---|---|---|---|
| శ్రీరాంసాగర్ | 1,091.90 | 1,055.00 | 90.31 | 9.287 | 0 | 50 |
| నిజాంసాగర్ | 1,405.00 | 1,380.10 | 17.5 | 1.310 | 0 | 0 |

## బంగారం ధరలు



| | | | |
|---|---|---|---|
| బిస్కెట్ బంగారం | 10 గ్రాములకు | రూ. | 29,700 |
| ఆర్నమెంట్ బంగారం | 10 గ్రాములకు | రూ. | 29,300 |
| వెండి | 10 గ్రాములకు | రూ. | 410 |

## సినిమా గైడ్ కామారెడ్డి



| | | |
|---|---|---|
| ప్రియా70 ఎంఎం | .. | నేనే రాజు నేనే మంత్రి |
| ప్రియా 35 ఎంఎం | .. | ఫిదా |
| శాంతి | .. | లై |
| దర్శన్ | .. | జయ జానకి నాయక |

# కాలభైరవస్వామికి శ్రావణమాస ప్రత్యేక పూజలు

**రామారెడ్డి:** మండల కేంద్రంలోని ఇసన్నపల్లిలో వెలసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కాలభైరవస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మంగళవారం స్వామి వారికి పర్వదినం సందర్భంగా ఉదయం నుంచే వివిధ గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామి వారికి అర్చనలు, అభిషేకాలు, పూజలు నిర్వహించారు. భక్తులు భజన కీర్తనలు ఆలపించి ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గంజి సతీష్ గుప్తా, ఆలయ ఈవో శ్రీరాం రవీందర్ భక్తులు పాల్గొన్నారు.

### ఘనంగా డోలారోహణం..

**సదాశివనగర్ రూరల్:** మండలంలోని లింగంపల్లి శ్రీకృష్ణ ఆలయంలో సోమవారం రాత్రి జరిగిన జన్మాష్టమి వేడుకలకు కలెక్టర్ దంపతులు స్వామి వారిని దర్శించుకున్నారు. అర్ధరాత్రి 11:50 నిమిషాలకు స్వామివారి డోలారోహణం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి కలెక్టర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. జిల్లాలో ప్రసిద్ధి గాంచిన లింగంపల్లి శ్రీ కృష్ణ దేవాలయం దినదినాభివృద్ధి చెందే విధంగా కృషి చేస్తున్న బాబాలను ప్రత్యేకంగా అభినందించారు. డోలారోహణం సందర్భంగా స్వామివారికి జోలపాటలు పాడి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పిఠాదిపతి కలెక్టర్‌కు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ చందర్‌రావు, శ్రీ గోపాలమిత్ర, గ్రామ రైతు సంఘం ప్రతినిధి చిన్నబీర మోహన్‌రావు, బాలకిషన్, చందర్‌రావు,అమృత రాజేందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.


కాలభైరవస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

**హలో..హలో..**

**కామారెడ్డి మున్సిపల్ అధికారుల ఫోన్ నెంబర్లు**

| | | | |
|---|---|---|---|
| మున్సిపల్ చైర్‌పర్సన్ | - 9849747047 | ఏఈ | - 9849907822 |
| వైస్ చైర్మన్ | - 9848278690 | ఆర్ఐ | - 8331895732 |
| మున్సిపల్ కమిషనర్ | - 9849907825 | టీపీవో | - 9849907824 |


కామారెడ్డి మున్సిపల్ కార్యాలయం ముందు జెండాను ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్


తాడ్వాయిలో తహసీల్దార్..


రామారెడ్డి తహసీల్దార్ కార్యాలయం ఎదుట..


సదాశివనగర్‌లో తహసీల్దార్ అమీన్‌సింగ్

# అంబరాన్నంటిన స్వాతంత్ర్య సంబురాలు

- వాడవాడల రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

**కామారెడ్డిటౌన్:** కామారెడ్డి జిల్లా కేంద్రంలో 71వ స్వాతంత్ర్య దినోత్సవ సంబురాలు అంబరాన్నంటాయి. పట్టణంలో రాజకీయ పార్టీలు, వాణిజ్య, వ్యాపారా, కుల, ప్రజా, ఆయా సంఘాల ఆధ్వర్యంలో స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. వాడవాడలా జాతీయ జెండాను రెపరెపలాడించారు. కామారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ పిప్పిరి సుష్మ జాతీయ జెండాను ఎగరువేసి, జాతీయ గీతాన్ని ఆలపించారు. కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ మసూద్ అలీ, ఇంచార్జీ కమీషనర్ శ్రీను, ఆర్ఐ నరేందర్, టీపీవో శైలజ, కౌన్సిలర్లు తదితరులున్నారు. ఏంఈవో కార్యాలయం ముందు ఏంఈవో ఎల్లయ్య, జిల్లా గ్రంథాలయం ముందు కార్యదర్శి సురేష్‌బాబులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే బీజేపి జిల్లా పార్టీ కార్యాలయం ముందు జిల్లా అధ్యక్షుడు బాణాలలక్ష్మారెడ్డి, పట్టణ కార్యాలయం ముందు పట్టణ అధ్యక్షుడు చింతల రమేష్‌లు జాతీయ జెండాను ఆవిష్కరించారు. పట్టణంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో హెచ్ఎంలు జాతీయ జెండాను ఎగరవేశారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. భగత్‌సింగ్ నగర్‌లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు రమేష్ జెండాను ఆవిష్కరించగా కార్యక్రమంలో కార్యదర్శి దామోదర్‌రెడ్డి తదితరులున్నారు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో కన్వీనర్ కపీల్‌రెడ్డి, వంశీలు జెండాను ఆవిష్కరించారు. కామారెడ్డి రైతు సంఘం ఆధ్వర్యంలో వీక్లిమార్కెట్ చౌరస్తాలో అధ్యక్షుడు మట్టెమల్లలింగం జెండాను ఆవిష్కరించగా రైతులు రవీందర్, సురేష్, తిరుపతి, రాజు, రాజేష్, తదితరులున్నారు. జిల్లా యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు గడ్డంరాంరెడ్డి జెండాను ఎగురవేశారు. పట్టణంలోని ఆర్‌కే, శ్రీఆర్కే, సాందీపని, శ్రీసాందీపని, భారతి, వశిష్ట, మంజీరా, ఆర్యభట్ట, డిగ్రీ, జూనియర్ కళాశాలలో, ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలలో పాటు పట్టణంలని ప్రైవేట్ పాఠశాలలో స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## కామారెడ్డి మండలంలో..

**కామారెడ్డి రూరల్ :** మండలంలోని గ్రామ గ్రామాన, గల్లీ గల్లీలో, మహాత్ముల విగ్రహాల ముందు, గ్రామ పంచాయతీ కార్యాలయాలు, వీఆర్వో కార్యాలయాలు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, యువజన సంఘాల వద్ద, ప్రభుత్వ కార్యాలయాల ఎదుట మువ్వన్నెల జెండాలను ఎగురవేశారు. మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఎంపీపీ లద్దూరి మంగమ్మ లక్ష్మీపతియాదవ్, ఐకేపీ కార్యాలయం ఎదుట ఏసీ రవీందర్, తహసీల్ కార్యాలయం ఎదుట తహసీల్దార్ రవీందర్, సింగిల్‌విండో ఎదుట డీసీఎంఎస్ చైర్మన్ ఎంకే ముజీబొద్దీన్, టీడీపీ కార్యాలయం ఎదుట జిల్లా అధ్యక్షుడు వడ్డెపల్లి సుభాష్‌రెడ్డి, దేవునిపల్లి పోలీస్ స్టేషన్‌లో ఎస్సై సంతోష్‌కుమార్‌లు జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

## మాచారెడ్డిలో..

**మచారెడ్డి:** మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవోకార్యాలయంపై ఎంపీపీ, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్, పోలీసు స్టేషన్‌లో ఎస్సై, ఐకేపీ కార్యాలయం వద్ద ఏపీఎం తదితర ప్రభుత్వ కార్యాలయల వద్ద సంబందిత అధికారులు జెండాను ఎగురవేసి గౌరవ వందనం చేశారు.

## తాడ్వాయిలో...

**తాడ్వాయి:** తాడ్వాయిలో సోమవారం 71వ స్వాతంత్ర్య సంబురాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాడ్వాయి మండల కేంద్రంలో, గ్రామాల్లోని వాడవాడల్లో స్వాతంత్ర్య సంబురాలు వైభవంగా నిర్వహించారు. వాడవాడల జాతీయ జెండాలు రెపరెపలాడాయి. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బాసిత్, ఎంపీపీ కార్యాలయంలో ఎంపీపీ బసంత,,పోలీసు స్టేషన్‌లో ఎస్సై శ్రీనివాస్‌రెడ్డి, గురుకుల పాఠశాలలో ప్రిన్సిపల్ లక్ష్మీబాయి, కస్తూర్బా గాంధీ పాఠశాలలో ప్రిన్సిపల్ రాణి జెండాను అవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు, ఉత్సవాల్లో పాల్గొన్న వారికి మిఠాయి పంచి సంబురాలు జరుపుకున్నారు.

## రామారెడ్డిలో..

**రామారెడ్డి:** మండలంలో వివిధ గ్రామాలలో 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో, విద్యాసంస్థల్లో జాతీయ జెండాను అవిష్కరించి వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి వేడుకలు జరిపారు. తహసీల్దార్ కార్యాలయం ఎదుట తహసీల్దార్ ప్రతాప్‌రెడ్డి, పోలీసు స్టేషన్‌లో ఎస్సై వినయ్ కుమార్, కళాశాలలో ప్రిన్సిపల్ కాశయ్య జెండా అవిష్కరించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఆర్మీ జవాన్ నరేందర్ ఆధ్వర్యంలో 15 మీటర్ల జెండాను ప్రధాన వీధుల గుండా ఊరేగింపు చేశారు.

## రాజంపేటలో..

**రాజంపేట:** మండలంలో 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ జగదీశ్‌రెడ్డి, పోలీసు స్టేషన్‌లో ఎస్సై రవిగౌడ్, గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పుష్పాదుర్గారెడ్డి, పీఏసీఎస్‌లో చైర్మన్ ఇంతియాజ్ అలీ, పిహెచ్‌సీలో డా.ఇద్రీజ్‌గోరిలు, ప్రభుత్వ పాఠశాలలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు జెండాను ఆవిష్కరించి వందనం సమర్పించారు.

## సదాశివనగర్‌లో..

**సదాశివనగర్ రూరల్:** మండలంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో, పాఠశాలల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ అమీన్‌సింగ్ జెండా ఎగురవేశారు. మండల అభివృద్ధి కార్యాలయంలో ఎంపీపీ విజయశివకుమార్, మార్కెట్ కమిటీ కార్యాలయం వద్ద చైర్మన్ శ్యాంరావు, సింగిల్‌విండో కార్యాలయం వద్ద చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, బీఎంసీ వద్ద చైర్మన్ రాఘవరెడ్డి, సీడీసీ చైర్మన్ నారెడ్డి లింగారెడ్డి జెండాలను ఎగురవేసి వందనాలు సమర్పించారు.

## దోమకొండలో..

**దోమకొండ:** దోమకొండ, బీబీపేట్ మండల కేంద్రంలతో పాటుఆయా గ్రామాలలో మంగళవారం స్వాతంత్ర దినోత్సవ వేడుకలు చాలా ఘనంగా నిర్వహించారు. దోమకొండ బీబీపేట్ మండలాల్లోని ప్రభుత్వ, ప్రయివేట్ కార్యలయాల్లో మరియు ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలల్లో, కళాశాలలోను భారత త్రివర్ణ పతాకాని ఎగురవేశారు. రెండు మండలాల్లో ఆయా పాఠశాలలకు చెందిన విద్యార్థులు వారి వారి గ్రామాల్లోని ప్రధాన విధుల గుండా దేశ భక్తి గీతాలు పాడుతు ర్యాలీ నిర్వహించారు.

## భిక్కనూరులో..

**భిక్కనూరు:** మండలకేంద్రంలో పాటు అన్ని గ్రామాల్లో 71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయం ఎదుట తహసీల్దార్ సుధాకర్, మండలపరిషత్ కార్యాలయం ఎదుట ఎంపీపీ సుదర్శన్, పోలీసుస్టేషన్‌లో ఎస్సై రాంబాబు, మార్కెట్ కమిటీ ఎదుట చైర్మన్ అమృతరెడ్డి, గ్రామ పంచాయితీ కార్యాలయం ఎదుట సర్పంచ్ నర్సింహారెడ్డి, మండలంలోని బీటీఎస్ చౌరస్తాలో గల టీయూ సౌత్ క్యాంపస్‌లో ప్రిన్సిపాల్ అంజయ్య, ఆయా గ్రామాల్లోని గ్రామపంచాయతీ కార్యాలయాల ఎదుట సర్పంచ్‌లు, పాఠశాలల ఎదుట ఉపాధ్యాయులు, విండో కార్యాలయాల ఎదుట విండో చెర్మన్‌లు, ఆయాపార్టీల ఆధ్వర్యంలో పార్టీ అధ్యక్షులు, ఆటో యూనియన్ ఆధ్వర్యంలో యూనియన్ అధ్యక్షులు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. మండలకేంద్రంలో ఆయా పాఠశాలల విద్యార్థులు ప్రధాన వీదుల గుండా భారత్ మాతా కీ జై అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో విద్యార్థుల వేషధారణలు, ఆకట్టుకున్నాయి.


మాచారెడ్డి ఎంపీడీవో కార్యాలయం పైన ఎంపీపీ..


కామారెడ్డి సింగిల్‌విండో వద్ద డీసీఎంఎస్ చైర్మన్ ముజీబొద్దీన్


దోమకొండ వ్యవసాయ కార్యాలయం ఎదుట..


రాజంపేట తహసీల్దార్ కార్యాలయం ఎదుట..


భిక్కనూరులో జెండాను ఎగురవేస్తున్న తహసీల్దార్


భిక్కనూరులో ఎన్‌సీసీ విద్యార్థుల మార్చ్ ఫాస్ట్


సీతారాంపల్లిలో ప్లేట్లను పంపిణీ చేస్తున్న సర్పంచ్


చిన్నమల్లారెడ్డి పాఠశాలలో నృత్యాలు చేస్తున్న విద్యార్థినులు

**హలో..హలో..**

**భిక్కనూరు మండల అధికారుల ఫోన్ నెంబర్లు**

| | |
|---|---|
| సుదాకర్‌రెడ్డి, తహసీల్దార్ | - 9491036941 |
| గోపాల్‌రావు, ఎంపీడీవో | - 9989050853 |
| శశిదర్‌రెడ్డి,ఏవో | - 7288894564 |
| భూపాల్‌రెడ్డి, ఎంఈవో | - 9441560800 |
| కోటేశ్వర్‌రావు, సీఐ | - 9440795413 |
| అనంతరావు, ఈవోపీఆర్డీ | - 9440862635 |
| సత్యనారాయణగౌడ్,ఏపీవో | -7095510105 |
| రాజయ్య, ఏపీఎం | - 8790990164 |

### భిక్కనూరు రైల్వేస్టేషన్
## గ్రామాభివృద్ధి కమిటీ ఎన్నిక

**భిక్కనూరు:** మండలంలోని రైల్వేస్టేషన్ గ్రామాభివృద్ధి కమిటీని మంగళవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో గ్రామస్థులు ఎన్నుకున్నారు. చెర్మన్‌గా నార్సింపేట నర్సింగ్‌రావు, ఉపాధ్యక్షుడిగా ఎలుగు సిద్ధూ, ప్రధాన కార్యదర్శిగా బోమ్మెర నాగరాజు, సంయుక్త కార్యదర్శిగా ఎలుగు పెద్ద నరేష్, కోశాధికారిగా గజ్జెల్లి దుర్గాబాబు, ముఖ్య సలహాదారులుగా విఠబోయిన పోచయ్య, గూడురి నర్సింలు, నగరం గణేష్, బోయిని ప్రసాద్, దండు సత్యనారాయణ, రాజంపేట యాదగిరి, బత్తుల యాదగిరి ఎన్నికయాయరు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన నర్సింగ్‌రావు మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధికి కృషిచేస్తానని, గ్రామాభివృద్ధికి ప్రతీ ఒక్కరు తమతో సహకరించాలని కోరారు. కార్యక్రమంలో మాజీ చెర్మన్ బోనాల శ్రీనివాస్, గ్రామపెద్దలు విఠబోయిన వెంకటి, బలరాం, సిద్ధరాములు, వేణు, కూచన్ కృష్ణ, జనగామ శ్రీనివాస్, యువజన సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల్లో నాగ్లూర్ ప్రభుత్వ పాఠశాల

- ఇబ్బందులెదుర్కొంటున్న విద్యార్థులు
- పట్టించుకోని అధికారులు


నాగ్లూర్ తండాలోని ప్రభుత్వ పాఠశాల


ఫ్లోరింగ్ లేకపోవడంతో నేలపై కూర్చున్న విద్యార్థులు


పాఠశాల వరండా దుస్థితి ఇదీ..

**గాంధారి:** ప్రభుత్వం ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు ఎక్కువగా విద్యను అభ్యసించాలని ప్రచారాలు నిర్వహిస్తున్నారు. కాని గాంధారి మండలం నాగ్లూర్ తండా పాఠశాల చూస్తే అక్కడి పరిస్థితులే దీనికి భిన్నంగా కనిపిస్తున్నాయి. మారుమూల తండా అయిన నాగ్లూర్ తండాలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు చదువుకోవడానికి పాఠశాలకు వస్తే అక్కడ మాత్రం కూర్చుందామన్నా ఫ్లోరింగ్, బండలు లేకపోవడంతో దుమ్ములోనే విద్యార్థులు కూర్చుంటున్నారు. క్లాస్ రూమ్‌లలో గుంతలు పడి విషపురుగులు ఎక్కడి నుంచి వస్తాయో అని విద్యార్థులు బయాందోళనలతో పాఠశాలకు వస్తున్నారు. ఆ తండాలో ప్రైవేట్ పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలలోనే చదివిపించడానికి విద్యార్థుల తల్లిదండ్రులు మొగ్గు చూపుతున్నారు. కాని ప్రభుత్వం మాత్రం పాఠశాలను పట్టించుకోకపోవడంతో విద్యార్థులు బయాంధోళనలతో కాలం వెల్లదిస్తున్నారు. పాఠశాలకు ప్రహారీతో పాటు అన్ని సమస్యలే వెంటాడుతున్నాయి.ప్రభుత్వం ఓ వైపు ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులు కల్పించి ప్రైవేట్‌కు ధీటుగా తీర్చిదిద్దుతామని ప్రకటనలు చేస్తున్నారే తప్ప ఇలాంటి పాఠశాలలు పట్టించుకోవడం లేదని అరోపనలు ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి పాఠశాలకు మరమ్మతులు చేయాలని తండా వాసులు కొరుతున్నారు.

# వాడవాడలా మువ్వన్నెల రెపరెపలు

- దేశభక్తి గీతాలతో అలరించిన చిన్నారులు


విద్యార్థుల నుంచి గౌరవవందనం స్వీకరిస్తున్న ఎల్లారెడ్డి ఆర్డీవో


కార్యక్రమానికి హాజరైన విద్యార్థులు


లింగంపేటలో జెండాకు వందనం చేస్తున్న తహసీల్దార్, ఎంపీపీ తదితరులు

**ఎల్లారెడ్డి టౌన్ :** పట్టణంలో దేశ 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ప్రజలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. జయహోభారత్ అంటూ నినదించారు. వాడవాడల జాతీయ పథాకాన్ని ఆవిష్కరించి తమ దేశ భక్తిని చాటుకున్నారు. ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో దేవేందర్ రెడ్డి మువ్వన్నెల జెండాను పోలీసుల గౌరవవందనం, ప్రజాప్రతినిధులు, ప్రజల మధ్య ఆవిష్కరించారు. తహసీల్ కార్యాలయంలో ఇన్‌చార్జి తహసీల్దార్ వరలక్ష్మి జెండాను ఎగురవేసారు. వివిధ పాఠశాలల విద్యార్థులు మార్చ్‌ఫాస్టు నిర్వహించి గౌరవ వందనం సమర్పించారు. ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలలో దేశభక్తి పాటలపై నృత్యాలు చేశారు. కాగా ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ నక్కగంగాధర్ జాతీయ జెండాను ఎగరవేశారు. వ్యవసాయశాఖ కార్యాలయంలో ఇన్‌చార్జి ఏడీఏ రత్న, ఎంఈవో కార్యాలంలో ఎంఈవో వెంకటేశం వారి సిబ్బందితో కలిసి జాతీయ జెండాను ఎగరవేశారు. ఐకేపీ కార్యాలంలో ఏపీయం ప్రసన్నరాణి, సీసీలు ఇతర సిబ్బందితో కలిసి జెండాను ఎగరవేశారు. పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో సీఐ సుధాకర్, ఎక్సైజ్ కార్యాలయంలో సీఐ ఏఎన్‌ఎల్ స్వామీ, ఇరిగేషన్ కార్యాలయంలో డీఈఈ వెంకటేశ్వర్లు, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ శ్రీనివాస్, జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ మధూకర్, ఇతర అధ్యాపక బృందంతో కలిసి విద్యార్థుల నడుమ జెండాను ఎగురవేశారు. ఎల్లారెడ్డి మున్సిఫ్ కోర్టు ఆవరణలో న్యాయవాధుల సమక్షంలో రెండవ న్యాయమూర్తి  జాతీయ జండాను ఎగురవేశారు. మార్కెట్ కమిటీ ఆవరణలో ఏఎమ్‌సీ చైర్మన్ మారెడ్డి వెంకట్రాంరెడ్డి, గ్రామ పంచాయతీలో సర్పంచ్ పప్పు వెంకటేశం, వార్డు సభ్యులతో కలిసి జెండాను ఎగురవేశారు.

### లింగంపేటలో..

**లింగంపేట :**మండలంలో మంగళవారం 71వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పల్లెపల్లెలో, వాడవాడలో జెండా పండుగను ఘనంగా నిర్వహించారు. తహసీల్ కార్యాలయం వద్ద తహసీల్దార్ మోతీసింగ్ జెండాను ఎగురవేశారు. ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీపీ ఆసియామోహీద్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై సంపత్‌కుమార్, ఎంఈవో కార్యాలయం వద్ద ఎంఈవో రామస్వామి, సహాకారసంఘం వద్ద ఎన్‌డీసీసీబీ డైరెక్టర్ సంపత్‌గౌడ్, గ్రామపంచాయితీల వద్ద సర్పంచ్‌లు సురెందర్‌గౌడ్, అఫ్రోజ్, బాల్‌రెడ్డి, కళా సుజాత, గంగారం, కమల, లక్ష్మీ, మంజుల, బన్నిసక్రు, దేవుజ, నారాయణ, పండరిలు, బీజేపీ కార్యాలయం వద్ద దత్తురాంలు, టీఆర్‌ఎస్ లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ గుర్రం కిష్టయ్య, టీడీపీ పర్వయ్యలు జెండాలను ఎగురవేశారు. ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, కళాశాలల్లో వేడులను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో మండల పరిషత్తు ఉపాధ్యక్షుడు సంగయ్య, ఎంపీటీసీలు ఏదుల్, రామవ్వగోపాల్, మక్కలశాంతబాబు నాయకులు దేవెందర్‌రెడ్డి, ఎస్టీవో రాములు, వెంకటేశం, అబ్దుల్ నయీం, భైరయ్య, రాంచందర్, తల్వార్ సాయిలు, శివ్వయ్య, సాయిరాం, ఆకుల సంగయ్య, డిష్ అశోక్‌లతో పాటు మండలంలోని వివిద పార్టీలకు చెందిన నాయకులు అధికారులు ఉన్నారు.

### నాగిరెడ్డిపేటలో..

**నాగిరెడ్డిపేట:** మండలంలో 71 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయల వద్ద జాతీయ పతాకాన్ని అవిష్కరించి స్వతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. తహసీల్ కార్యాలయం వద్ద తహసీల్దార్ మంత్రూనాయక్, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీపీ ఉశమ్మ, వ్యవసాయ కార్యాలయం వద్ద ఏవో విజయ్‌శేఖర్, గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ విఠల్‌రెడ్డి, మాల్తుమ్మెద సొసైటీ కార్యాలయం వద్ద అధ్యక్షుడు రాజిరెడ్డి, ఐకేపి కార్యాలయం వద్ద మండల సమాఖ్య అధ్యక్షురాలు బాలమణిలు జాతీయ పథకాన్ని పరిష్కరించారు. ఈ సందర్భంగా తహసీల్ కార్యాలయం వద్ద మల్తుమ్మెద గ్రామానికి చెందిన స్వాతంత్ర్య సమరయోధుడు వెంకటేశంకు తహసీల్దార్ మంత్రూనాయక్ ఘనంగా సన్మానించారు.


నాగిరెడ్డిపేటలో జాతీయ జెండాను అవిష్కరిస్తున్న తహసీల్దార్

### గాంధారిలో..

**గాంధారి:** మండలంలో 71వ స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం ముందు తహసీల్దార్ ఎస్వీ లక్ష్మణ్ జెండాను అవిష్కరించారు.మండల పరిషత్  కార్యాలయం ముందు ఎంపీపీ యశోధబాయి, మార్కెట్ కమిటీ కార్యాలయం ముందు మార్కెట్ కమిటీ చైర్మన్ గీతా శ్రీకాంత్‌రెడ్డి, ఎంఈవో కార్యాలయం ముందు ఎంఈవో సేవ్లా నాయక్, గ్రామ సచివాలయం ముందు సర్పంచ్ సత్యం, సింగిల్‌విండో కార్యాలయం ముందు చైర్మన్ ముకుంద్‌రావు, ఐకేపీ కార్యాలయం ముందు ఏపీఎం గంగరాజు, వ్యవసాయ కార్యాలయం ముందు వ్యవసాయాధికారి యాదగిరి, ఉన్నత పాఠశాల ముందు ప్రధానోపాధ్యాయులు గంగాధర్, జూనియర్ కళాశాల ముందు ప్రిన్సిపల్ గోవింద్‌రాజు జెండాను ఆవిష్కరించారు.


గాంధారిలో తహసీల్దార్,ఎంపీపీ..





# భలే బబుల్స్

హాంకాంగ్‌లోని విక్టోరియా హార్బర్... సాయంత్రం సమయం. సందర్శకులతో ఆ ప్రాంతమంతా సందడిగా ఉంది. కార్యక్రమం ఎప్పుడు మొదలవుతుందా అని అందరి ముఖాల్లో ఒకటే టెన్షన్. ఆ సమయం రానే వచ్చింది. ఒక్కసారిగా కొన్ని లక్షల గాలి బుడగలతో హార్బర్ మొత్తం నిండిపోయింది. సందర్శకుల ఆనందాలకు అవధులు లేవు. పిల్లలైతే గాలి బుడగలను పట్టుకుంటూ కేరింతలు కొట్టారు. పెద్దలు ఆ సుందరదృశ్యాన్ని తమ మొబైల్‌లో బంధించారు.

గాలి బుడగలను చూస్తే బాల్యం గుర్తొస్తుంది. సరిగ్గా ఆ బాల్యస్మృతులు గుర్తు చేయాలనే ఆలోచనతోనే ఈ బబుల్స్ ప్రాజెక్ట్‌ను ప్రారంభించారు. కొన్ని వేల గాలి (నీటి) బుడగలను గాలిలోకి వదిలే ఈ ప్రాజెక్టుకు 'మెమోరియల్ రీబర్త్' అని పేరు పెట్టారు. హాంకాంగ్‌లోని విక్టోరియా హార్బర్ కేంద్రంగా దీన్ని చేపట్టారు. మూడు మీటర్ల పొడవుండే ఒక ప్రత్యేక యంత్రంపై 50 బబుల్స్‌ను వదిలే పరికరాలను అమర్చారు. వాటిని రకరకాల డైరెక్షన్లలో అమర్చారు. ఈ యంత్రాన్ని హార్బర్ సమీపంలోని సెంటర్‌లో అమర్చారు. ఈ యంత్రంతో ఒక్క నిమిషానికి 10 వేల బబుల్స్‌ను గాలిలోకి వదిలారు. కొన్ని నిమిషాల్లోనే కొన్ని లక్షల బబుల్స్‌తో హార్బర్ మొత్తం నిండిపోయింది. అంతే.... ఆ ప్రాంతమంతా సందర్శకుల కేరింతలతో హడావిడిగా మారింది. ఒక్కసారిగా సందర్శకులు తమ ఫోన్‌లకు పనిచెప్పారు. సెల్ఫీలు దిగుతూ, ఫొటోలు తీస్తూ ఆనందంగా గడిపారు. హార్బర్ బ్యాక్‌డ్రాప్‌లో బబుల్స్‌ను చూస్తూ సందర్శకులు తమ బాల్యస్మృతులను గుర్తుచేసుకున్నారు.

- ❖ ఒక్క నిమిషానికి 10 వేల బబుల్స్ గాలిలోకి వదిలారు. అంటే 20 నిమిషాల్లో లక్షల గాలి బుడగలు గాలిలో చేరాయి.
- ❖ హార్బర్ బ్యాక్‌డ్రాప్‌లో బబుల్స్ కనిపించేలా ఏర్పాటు చేయడంతో ఆ ప్రాంతం కనువిందుగా మారింది.
- ❖ కొన్ని లక్షల బబుల్స్ వదలడంతో హార్బర్ సిటీ మాల్ మొత్తం బబుల్స్‌తో నిండిపోయింది.
- ❖ ప్రతి 15-20 నిమిషాలకొకసారి 35 లీటర్ల నీటిని కలిపి బబుల్స్ వదిలారు.

**ఎవరిదీ ఆలోచన?**

జపాన్‌కు చెందిన 47 ఏళ్ల ఒహమాకీ ఆలోచన ఇది. "నా ఎగ్జిబిషన్‌లోని స్పేస్ మొత్తం బబుల్స్‌తో నింపాలనుకున్నాను. సందర్శకులకు కొత్తగా ఏదైనా అందించాలని అనుకున్నాను. ఆ ఆలోచన రూపమే ఈ బబుల్స్. ఒకవేళ బబుల్ మాదిరిగా ప్రపంచం అదృశ్యమైపోతే ఎలా ఉంటుంది? అన్న ఆలోచన రేకెత్తించాలన్నది కూడా కారణమే. పబ్లిక్ ఆర్ట్ ప్రాజెక్ట్‌లో భాగంగా ఈ బబుల్స్‌ను వదిలే ప్రాజెక్ట్‌ను ప్రారంభించాం" అన్నారాయన..

'మెమోరియల్ రీబర్త్' ప్రాజెక్ట్ ఒక్కరోజు మాత్రమే చేస్తున్నారనుకుంటే పొరపాటే. ఆగస్టు 2న ప్రారంభించిన ఈ కార్యక్రమం 20వ తేదీ వరకు కొనసాగుతుంది. అందరు సందర్శకులకూ అవకాశం కల్పించాలని బబుల్స్ ప్రోగ్రామ్‌ను కొనసాగిస్తున్నారు. ఇక్కడ వదిలే బబుల్స్ అన్నీ ఒకేలా ఉండవు. దాదాపు 20 రకాల బబుల్స్ వదులుతుంటారు. రంగు రంగుల బబుల్స్‌తో పిల్లా పెద్దా తేడా లేకుండా అందరూ ఎంజాయ్ చేస్తున్నారట. ఇలా లక్షల కొద్దీ బబుల్స్‌ను గాలిలోకి వదలడం ఇదే మొదటిసారి. ప్రపంచంలో ఎక్కడా కూడా ఇలాంటి ఆర్ట్ ఎగ్జిబిషన్‌ను నిర్వహించలేదట. రోజూ బబుల్స్ వదిలే సమయానికి హార్బర్ ప్రాంతమంతా సందర్శకులతో కిటకిటలాడుతోందట!



## చకచకా చెప్పండి

బిరబిర పారే
నీటిలో గిరగిరా
తిరిగే సుళ్లు
సురసుర కాగే
నూనెలో కరకర
లాడే మురుకులు

## జంతర్‌మంతర్

1. గసంతి ▸ ........................
2. విషంశే ▸ ........................
3. ఊలయ ▸ ........................

## జంబ్లింగ్ వర్డ్స్

1. USOP ▸ ..................
2. OULD ▸ ..................
3. OKBO ▸ ..................

## పదాలు కనుక్కోండి

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| E | D | E | P | T | I | G | D | L | O |
| T | N | R | E | Q | P | N | D | L | S |
| A | A | O | O | U | I | G | L | S | B |
| C | E | T | S | F | H | B | F | B | S |
| S | D | M | C | T | O | O | R | O | R |
| L | O | R | A | N | U | F | P | T | V |
| H | W | M | N | C | Q | T | E | S | O |
| N | W | H | X | O | V | R | P | L | S |
| D | O | I | A | Z | A | G | U | T | I |
| L | B | S | T | T | Z | M | A | K | C |

FIND FOR FUN
CAME CAN CAR
AND ARE TOO
WHAT

## జతపరచండి



- Fire Truck
- Crane
- Ambulance
- Car
- Glider
- Airplane

## చుక్కలు కలపండి



## టంగ్ ట్విస్టర్స్

1. Whoever slit the sheets is a good sheet slitter.
2. Crush grapes, grapes crush, crush grapes.
3. There was a minimum of cinnamon in the aluminum pan

## చెప్పగలరా?

వరుడులో ఉన్నా కానీ గురుడులో లేను
మధులో ఉన్నా కానీ మత్తులో లేను
ఆవులో ఉన్నా కానీ ఆవలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

## మీకు తెలుసా?

మనం ప్రతి ఏటా 19.4 బిలియన్ పౌండ్ల ప్లాస్టిక్ చెత్తను సముద్రంలోకి వదులుతున్నాం.

## నవ్వుల్ నవ్వుల్

**టీచర్ :** స్వెటర్‌ను అలా విసిరి పారేస్తున్నావు. దాని విలువ తెలుసా రా నీకు?

**చింటూ :** నాకు తెలియదు టీచర్!

**టీచర్ :** ఒక స్వెటర్ అల్లాలంటే మూడు గొర్రెలు కావాలి తెలుసా?

**చింటూ :** అవునా టీచర్! గొర్రెలు స్వెటర్లు అల్లుతాయని నాకిప్పటి వరకూ తెలియదు.

**టీచర్ :** !!!!!!!!

**మిస్టర్ మేధావి :** రాంబాబూ! నీ పిల్లలు బాగా ఎదిగిపోయారు! ఏరా రాము, సోము మీరు ఏం చేస్తున్నారు ఇప్పుడు?

**రాము :** నేను ఎస్ఎమ్ఎస్ చేస్తున్నా.

**సోము :** నేను ఎమ్ఎమ్ఎస్ చేస్తున్నాను.

**మిస్టర్ మేధావి :** ఎంత ఇబ్బందైనా పిల్లల్ని బాగా చదివిస్తున్నావు రా!

**రాంబాబు :** !!!!!!!!

## రంగులు వేయండి



## దారి కనుక్కోండి



## జవాబులు

జంబ్లింగ్ వర్డ్స్ : 1. SOUP 2. LOUD 3. BOOK
జంతర్‌మంతర్ : 1. సంగతి 2. విశేషం 3. ఆలయం
చెప్పగలరా? : వధువు

# నిజామాబాద్ జిల్లా అభివృద్ధే లక్ష్యం

■ 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి



మాట్లాడుతున్న మంత్రి పోచారం

(నిజామాబాద్-ఆంధ్రజ్యోతి)

ఎందరో త్యాగాల ఫలితంగానే స్వాతంత్ర్యం వచ్చింది. అన్ని వర్గాలకు ఆ ఫలాలు అందుతున్నాయి. దశాబ్ద కాలం జరిగిన ఉద్యమం వల్లనే ప్రత్యేక రాష్ట్రం ఏర్పడింది. బంగారు తెలంగాణలో భాగంగా పథకాలను అమలు చేస్తున్నాం. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు పోతోందని రాష్ట్ర వ్యవసాయ, ఉద్యాన, సహకార, పట్టుపరిశ్రమల శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మంత్రి పాల్గొని జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. అనంతరం ప్రజలనుద్దేశించి మాట్లాడారు. భవిష్యత్తు తరాలను దృష్టిలో పెట్టుకొని సీఎం కేసీఆర్ పలు పథకాలను అమలు చేస్తున్నారన్నారు. ప్రజలకు పారదర్శకంగా, న్యాయబద్ధంగా సుపరిపాలన అందించే దిశగా నిర్ణయాలు తీసుకుంటున్నారన్నారు. అందులో భాగంగానే జిల్లా అభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామన్నారు. జిల్లాలో 2ల

క్షల 56వేల మందికి ఆసరా పింఛన్లు మంజూరు చేశామన్నారు. ఇందుకుగాను నెలకు 27 కోట్ల రూపాయలను పంపిణీ చేస్తున్నామన్నారు. కొత్తగా 13వేల మంది ఒంటరి మహిళలకు వెయ్యి రూపాయల చొప్పున నెలకు కోటీ 30లక్షల జీవనభృతిని అందిస్తున్నామన్నారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టు పునరుజ్జీవ పథకానికి సీఎం శంకుస్థాపన చేశారన్నారు. ఈ పథకం ద్వారా ఎస్సారెస్పీకి 80 టీఎంసీల నీళ్లను రివర్స్ పంపింగ్ ద్వారా మేడిగడ్డ నుంచి తరలిస్తామన్నారు. నిజాంసాగర్, శ్రీరాంసాగర్ ప్రాజెక్టుల పరిధిలోని ఆయకట్టును ఈ నీటితో స్థిరీకరిస్తామన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్ పూర్వ జిల్లాల పరిధిలోని ఆయకట్టుకు సాగునీటిని అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. చెరువుల ఆధునికీకరణ కోసమే ప్రభుత్వం మిషన్‌కాకతీయ పథకాన్ని చేపట్టిందన్నారు. ఈ పథకం ద్వారా ఉభయ జిల్లాల్లో 1500 చెరువు పనుల కోసం ఇప్పటి వరకు 281 కోట్ల రూపాయలను ఖర్చు చేసిందన్నారు. వచ్చే రబీ నుంచి జిల్లాలో 24గంటల క

రెంటు ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. కొత్తగా జిల్లాలో సబ్ స్టేషన్లను మంజూరు చేశామన్నారు. లోవోల్టేజీ సమస్య తలెత్తకుండా అన్ని రకాల చర్యలు చేపట్టామని ఆయన తెలిపారు. జిల్లాలో ఈ యేడాది ఖరీఫ్‌లో 1,571 కోట్ల రుణాలు ఇవ్వాలని నిర్ణయించామన్నారు. జిల్లాలోని రైతులందరికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా రుణాలు అందే విధంగా చర్యలు చేపట్టామన్నారు. జిల్లాలో 3లక్షల రైతులకు వచ్చే ఖరీఫ్ నుంచి ఎకరానికి 4వేల రూపాయల బెట్టుబడిని అందిస్తామన్నారు. వ్యవసాయ అనుబంధ కులవృత్తులను ప్రోత్సహిస్తామన్నారు. ఉద్యానవన శాఖ ద్వారా సబ్సిడీతో డ్రిఫ్ ఇరిగేషన్, పాలీహౌస్ ద్వారా అధిక దిగుబడి పొందేందుకు కృషి చేస్తున్నామన్నారు. పశుసంవర్ధక శాఖ ద్వారా జిల్లాలో గొల్లకుర్మలకు గొర్రెల యూనిట్లను పంపిణీ చేస్తున్నామన్నారు. 19వేల గొర్రెల పెంపకందారులకు రెండేళ్లలో 250 కోట్ల రూపాయలను ఖర్చు చేసి 75 శాతం సబ్సిడీతో ఈ గొ

ర్రెల యూనిట్లను అందిస్తామన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 9,631 యూనిట్లను అందించాలని నిర్ణయించగా ఇప్పటి వరకు 2,961 యూనిట్లను పంపిణీ చేశామని మంత్రి తెలిపారు. ఉభయ జిల్లాల్లో 1,645 గ్రామాల్లో సుమారు 6లక్షల కుటుంబాలకు మిషన్ భగీరథ పథకం ద్వారా తాగునీటిని అందిస్తామన్నారు. ఉభయ జిల్లాల పరిధిలో 4వేల కోట్ల రూపాయలను మిషన్ భగీరథ కోసం ఖర్చు చేస్తున్నామన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా 2లక్షల 2వేల మంది కూలీలకు పని కల్పించి వారి కుటుంబంలో ఆదాయం పెరిగే విధంగా చూశామన్నారు. గృహనిర్మాణం కోసం డబుల్ బెడ్ రూం ఇళ్లను నిర్మాణం చేస్తున్నామన్నారు. జిల్లాకు 5,020 ఇళ్లు మంజూరయ్యాయన్నారు. జిల్లాలోని దళితులకు మూడు ఎకరాల

భూపంపిణీ కొనసాగుతోందన్నారు. హరితహారం కింద ఇప్పటి వరకు ఈ యేడాది 1.45లక్షల మొక్కలు నాటామన్నారు. రాష్ట్రస్థాయిలో జిల్లా ప్రథమ స్థానంలో నిలవడం గర్వకారణమన్నారు. జిల్లా అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు ఇచ్చిన సహకారం మరువలేనిదని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ దఫేదార్‌రాజు, నగర మేయర్ ఆకుల సుజాత, ఎమ్మెల్యే బిగాల గణేష్‌గుప్త, ఎమ్మెల్సీలు వీజీగౌడ్, ఆకుల లలిత, డీఐజీ శివశంకర్‌రెడ్డి, కలెక్టర్ యోగితా రాణా, సీపీ కార్తికేయ, జేసీ రవీందర్‌రెడ్డి, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ జిల్లా 'ఉత్తమ' అధికారులకు అవార్డులు

◆ 220 మంది అధికారులకు అందజేసిన మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి

నిజామాబాద్ జిల్లాలో ఉత్తమ సేవలందించిన అధికారులకు మంత్రి పోచారం మంగళవారం అవార్డులను అందజేశారు. ఈ అవార్డులు అందుకున్న వారిలో జేసీ రవీందర్ రెడ్డి, బోధన్ సబ్‌కలెక్టర్ సిక్తా పట్నాయక్, జిల్లా అటవీ శాఖ అధికారి ప్రసాద్, ఏడవ బెటాలియన్ కమాండెంట్ సాంబయ్య, డీఆర్‌డీవో పీడీ వెంకటేశ్వర్లు, నిజామాబాద్ ఆర్డీవో వినోద్‌కుమార్, జడ్పీసీఈవో గోవింద్, గ్రౌండ్ వాటర్ డీడీ జగన్నాథ్‌రావు, ఉద్యాన పట్టుపరిశ్రమల శాఖ అధికారి సునందరాణి, కార్మికశాఖ డీసీ చతుర్వేది, వ్యవసాయశాఖ ఇన్‌చార్జి జేడీ వాజీద్‌హుస్సేన్, వాటర్‌గ్రిడ్ ఈఈ రమేష్, పశు సంవర్ధకశాఖ ఇన్‌చార్జి జేడీ బాలిక్‌అహ్మద్, గనులు, భూగర్భ శాఖ ఏడీ సత్యనారాయణ, పౌరసరఫరాల శాఖ డీఎం హరికృష్ణ, పంచాయతీరాజ్ డీఈ జలేందర్, మైనార్టీ వెల్ఫేర్ అధికారి కిషన్, దేవాదాయ శాఖ ఏసీ సోమయ్య, జిల్లా ఆడిట్ ఆఫీసర్ రాము, బాలభవన్ సూపరింటెండెంట్ ప్రభాకర్, ప్రభుత్వ ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమారాజ్‌లు ఉన్నారు. వీరితో పాటు వివిధ శాఖల అధికారులు ఉద్యోగులకు అవార్డులను అందజేశారు.

**కలెక్టరేట్ సిబ్బంది..**

శ్రీధర్ ఏవో, సూపరింటెండెంట్ ఎస్‌ఏ రషీద్, ఈ-సేవ ఏవో రమణారెడ్డి, సీనియర్ అసిస్టెంట్ కార్తిక్‌రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ సాయిస్నేహిత్‌గౌడ్, డ్రైవర్‌సంజీవ్, ఆఫీస్ సబార్డినేట్లు వై.సునీత, అమ్జద్, రాజు.

**రెవెన్యూ డిపార్ట్‌మెంట్..**

భీంగల్ తహసీల్దార్ బావయ్య, ఆర్మూర్ తహసీల్దార్ రాజేందర్, మోపాల్ తహసీల్దార్ ప్రభాకర్‌రెడ్డి, కోటగిరి తహసీల్దార్ విఠల్, బోధన్ తహసీల్దార్ గంగాధర్, వర్ని నయాబ్ తహసీల్దార్ ముజీబ్, నిజామాబాద్ నయాబ్ తహసీల్దార్ కె.శ్వేత, జక్రాన్‌పల్లి నయాబ్ తహసీల్దార్ వేణుగోపాల్‌గౌడ్, బోధన్ మండలం నాగన్‌పల్లి వీఆర్వో ఎం.శంకర్, రెంజల్ జూనియర్ అసిస్టెంట్ రమేష్ బాబు, బోధన్ జూనియర్ అసిస్టెంట్ స్రవంతి, సోంపేట్ వీఆర్వో ప్రదీప్, నిజామాబాద్ ఆర్డీవో ఆఫీస్ సబార్డినేట్ ఒడ్డెన్న, పోచంపాడ్ వీఆర్‌ఏ గోలిపోశెట్టి, మల్లాపూర్ వీఆర్‌ఏ రాజ్‌కుమార్, బోధన్ టెక్నికల్ మేనేజర్ జమీర్ అహ్మద్, కంప్యూటర్ ఆపరేటర్ హన్మాండ్లు.

**పోలీస్ డిపార్ట్‌మెంట్..**

శివకుమార్ ఏసీపీ, ఎం.విష్ణు ఆర్ఎస్సై, నర్సింలు ఏఎస్సై, బషీర్ ఏఎస్సై, రాములు హెచ్‌సీ, పీసీలు స్వామిగౌడ్, సురేందర్, వేణు గోపాల్, షకీల్, రవికిషన్, కనకయ్య, అఫ్సర్, హకీం, రోమియోఅలెగ్జాండర్, జూనియర్ అసిస్టెంట్లు నర్సింలు, సుజికి, మహేందర్ యాదవ్.

**పౌర సరఫరాల శాఖ..**

డి.వసంతరావు డిప్యూటీ తహసీల్దార్, గంగాధర్ డ్రైవర్.

**జిల్లా పరిషత్..**

నిజామాబాద్ ఎంపీడీవో సంజీవ్, డిచ్‌పల్లి ఎంపీడీవో సురేందర్, జక్రాన్‌పల్లి ఎంపీడీవో సీతామహాలక్ష్మి, సిరికొండ ఎంపీడీవో శ్రీనివాస్, వర్ని ఎంపీడీవో వేణుగోపాల్, బోధన్ ఎంపీడీవో మల్లారెడ్డి.

**సహకార శాఖ..**

సుహాసిని అసిస్టెంట్ రిజిస్ట్రార్, శివకుమార్ అసిస్టెంట్ రిజిస్ట్రార్.

**గ్రౌండ్ వాటర్..**

నిఖత్‌పర్వీన్ అసిస్టెంట్ జియాలొజిస్ట్.

**ఎక్సైజ్..**

ఎన్.మోహన్ ఇన్స్‌పెక్టర్, బానోత్‌పటేల్ ఎస్సై, ఎం.ప్రభాకర్ ఎస్సై.

**పశుసంవర్ధక శాఖ..**

డాక్టర్ బసంత్‌రెడ్డి, డాక్టర్ ఎల్.ప్రభాకర్, డాక్టర్ ప్రమోద్, డాక్టర్ కె.సంతోష్, హన్మంత్ రెడ్డి, గంగాప్రసాద్, జూనియర్లు గంగరాజు, పద్మావతి, మంజుల, భాస్కర్, శివ ప్రసాద్, సైఫుద్దీన్, సయ్యద్ ఇస్మాయిల్, మారుతి.

**సాగునీటి శాఖ..**

ఏఈ హరీష్‌స్వరూప్, సీనియర్ అసిస్టెంట్ గంగాధర్, ఆఫీస్ సబార్డినెంట్ ప్రసాద్.

**మత్స్యశాఖ..**

పి.ఎల్లయ్య.

**ప్రభుత్వ ఆసుపత్రి నిజామాబాద్..**

డాక్టర్లు సునీతాదేవి, యూసుఫ్‌ఖాన్, గోపాల్‌సింగ్, తిమ్మారెడ్డి, కిరణ్, స్టాఫ్‌నర్సు అక్షాజ్యోతి, ల్యాబ్‌టెక్నిషియన్ హిమాయత్.

**డీఆర్‌డీఏ..**

శ్రీనివాస్, ప్రవీణ్‌కుమార్, అనిల్‌కుమార్, సూదం వెంకటేశ్, శ్యామల, సురేష్.

**డ్వామా..**

రాజేశ్వర్, సాయిబాబా, శంకర్, కళ్యాణి, రవీందర్, కృష్ణ, రజిత, మహిపాల్, ముకేష్, నారాయణ.

**తాగునీటి శాఖ..**

ఏఈ ఏ.విజయ్‌కుమార్.

**సాంఘిక సంక్షేమ శాఖ..**

భూమన్న, నాందేవ్, రాజేంద్రప్రసాద్, సంతోష్.

**డీఎంఅండ్‌హెచ్‌వో...**

డాక్టర్ విద్యా రుద్రూరు, డాక్టర్ రాకేష్ నవీపేట్, స్టాఫ్‌నర్సులు సుజన, రమవ్వ, యాదమ్మ, విజయలక్ష్మి, ఫార్మాసిస్టు వెంకట్.

**విద్యాశాఖ..**

నోడల్ ఆఫీసర్ పద్మనాభం , రాజేశ్వర్, ఇందిరా, శ్రీనివాస్, శంకర్, వెంకటేశ్వర్‌రెడ్డి, పి.సుధాకర్‌రావు.

**సోషల్‌వెల్ఫేర్..**

ప్రిన్సిపాల్ సంగీత, డి.తారాలత, డి.స్వప్న.

**స్త్రీ ,శిశు సంక్షేమ శాఖ..**

ఈ.సవిత, లలిత, శాంత, సుజాత, రాధిక, సరస్వతి, కిరణ్.

**ఇంటర్మీడియట్ శాఖ..**

ప్రసూనలత ప్రిన్సిపాల్ వర్ని, చిన్నయ్య ప్రిన్సిపాల్ బాల్కొండ.

**డెయిరీ..**

దస్సునాయక్.

**వ్యవసాయ శాఖ..**

వ్యవసాయాధికారులు సీహెచ్ వెంకటేశ్వర్లు, రాంబాబు, వ్యవసాయ విస్తర్ణ అధికారులు విక్రం, స్నేహ, వసంతలక్ష్మి, రాకేష్, సాయిలు.

**ఫారెస్టు..**

రవిమోహన్‌భట్(రేంజ్ ఆఫీసర్ నార్త్), ఎంఏ అజీజ్ (ఫారెస్టు సెక్షన్ ఆఫీసర్).

**బాలభవన్ సిబ్బంది..**

సి.పుష్పలత, కె.విజయ.

**బీసీ సంక్షేమం..**

డి.యాదగిరి, చంద్రమ్మ.

**గిరిజన సంక్షేమం..**

రజిత.

**విద్యుత్ శాఖ..**

ఏఈ సి.యశ్వంత్‌రావు, జి.గంగాధర్ జూనియర్ లైన్‌మెన్.

**మున్సిపల్ కార్పొరేషన్..**

సునీల్ సానిటరి సూపర్‌వైజర్, యాదమ్మ వర్కర్. బోధన్ సానిటరి సూపర్‌వైజర్ గంగాధర్, సాయమ్మ వర్కర్, ఆర్మూర్ సూపర్‌వైజర్ వెంకన్న సూపర్‌వైజర్, శంకర్ వర్కర్.

**పంచాయతీరాజ్ శాఖ..**

కార్యదర్శులు కె.సుభాష్‌చంద్రబోస్, భరత్‌చంద్ర, జాకీర్ హుస్సేన్, జాకీర్, మారుతి, సాయిరాం, ముత్తెన్న, ప్రవీణ్.

**ఆడిట్ శాఖ..**

ఖరబీర్‌పాషా.

**పబ్లిక్ రిలేషన్..**

ఏడుకొండలు ఫోటోగ్రాఫర్.

**ఈఎంఆర్ఐ సిబ్బంది..**

మహేష్.

**అగ్నిమాపక శాఖ సిబ్బంది..**

గోవింద.

**రైల్వేపోలీస్ సిబ్బంది..**

డి.సాయినాథ్ ఎస్సై, గురుదాస్ కానిస్టేబుల్.

**రవాణా శాఖ..**

ఏఎంవీఐ కె.రవీందర్‌రెడ్డి . కలెక్టర్ పీఏ ఎన్.రాములు, హెచ్‌వో మహిపాల్, యూబీఐ నెమలిమురళీధర్‌రెడ్డి, ఎస్‌బీఐ వెంకటజయ ప్రకాష్, గ్రామీణ బ్యాంకు స్రవంతి, ఆంధ్రా బ్యాంక్ గంగాసాగర్, సిండికేట్ రోహిత్‌ప్రకాష్, కానిస్టేబుల్ రవీందర్, హోంగార్డ్ సరిత, కలెక్టరేట్ అటెండర్లు గణేష్, వెంకటేశ్ ఉన్నారు.

**ఎన్‌జీవోస్..**

డాక్టర్ శ్రీనునాయక్, డాక్టర్ కవితారెడ్డి, టీఎన్‌జీవో కిషన్, జిల్లా సమైక్య ప్రెసిడెంట్ సఫియా, రోటరీక్లబ్ పూర్వ కార్యదర్శి సంతోష్, సత్యసాయి సేవాసమితి ప్రవీణ్‌కుమార్, బోధన్ విజయసాయి, కరస్పాండెంట్ కృష్ణమోహన్, ఎన్‌జీవో ఉషా, మండల సమాఖ్య ఆర్మూర్ లక్ష్మీ, మండల సమాఖ్య కోటగిరి చంద్రకళ, ఇన్నర్‌వీల్ నిజామాబాద్ అధ్యక్షురాలు వి. జయశ్రీ, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు జె.నారాయణ, సీనియర్ సిటీజన్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు ఎంఎ సుఖూర, రోటరీక్లబ్ దర్శన్‌సింగ్‌లకు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈ అవార్డులను ప్రధానం చేశారు.

(ఆంధ్రజ్యోతి- నిజామాబాద్)

## దినఫలాలు

**అదృష్టసంఖ్యలు: 5,7**

**మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20):** విద్యార్థులకు అడ్మిషన్లు లభిస్తాయి. ఫలితాలు ఉల్లాసం కలిగిస్తాయి. సోదరీ, సోదరుల విషయాల్లో శుభ పరిణామాలు సంభవం. ఒక సమాచారం ఉల్లాసం కలిగిస్తుంది. ప్రేమలు ఫలిస్తాయి.

**వృషభరాశి: (ఏప్రిల్21-మే20):** ఇల్లు, స్థల సేకరణ ప్రయత్నాలు ఫలిస్తాయి. ఆనుకున్న డబ్బు సకాలంలో చేతికి అందుతుంది. ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.

**మిథునరాశి: (మే21-జూన్21):** విద్యా సంస్థల్లో ప్రవేశంపై ఒక నిర్ణయానికి వస్తారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లకు అనుకూలం. వాహనాల కొనుగోలుకు అనుకూల సమయం. కీలకమైన మెయిల్స్, పత్రాలు అందుకుంటారు. కొత్త పరిచయాలు ఏర్పడతాయి.

**కర్కాటకరాశి: (జూన్22-జూలై23):** ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన ఒత్తిడి తగ్గుతుంది. వేడుకలు, శుభకార్యాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. ఫొటోగ్రఫీ, గ్రానైట్, గ్రాఫిక్స్, రచనా రంగాల వారికి ప్రోత్సాహకరం.

**సింహరాశి:(జూలై24-ఆగస్ట్23):** పొదుపు పథకాలు, పెట్టుబడులపై దృష్టి సారిస్తారు. శుభకార్యాలు, వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి. సహకార సంఘాలు, బ్యాంకులతో పనులు పూర్తవుతాయి. బృంద కార్యక్రమాల్లో కీలక పాత్ర పోషిస్తారు.

**కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23):** ప్రముఖులను కలుసుకుంటారు. వృత్తి, వ్యాపారాల్లో గత అనుభవంతో లక్ష్యాలు సాధిస్తారు. సినీ, రాజకీయ, ప్రభుత్వ రంగాల వారు గౌరవ పదవులు అందుకుంటారు. సంకల్పం నెరవేరుతుంది.

**తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23):** వివాహాది శుభకార్యాలు, సమావేశాల్లో కీలకపాత్ర పోషిస్తారు. ఆర్థికపరమైన వ్యూహాలు, ప్రణాళికలు అమలు చేస్తారు. బంధుమిత్రుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. సంకల్పం నెరవేరుతుంది.

**వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22):** రుణాలు, పెట్టుబడుల విషయంలో పెద్దల సహకారం లభిస్తుంది. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. రుణాలు మంజూరవుతాయి. ఇంక్రిమెంట్లు లభిస్తాయి. సంస్మరణల్లో పాల్గొంటారు.

**ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21):** వివాహాది శుభకార్యాల్లో పాల్గొంటారు. శ్రీవారు, శ్రీమతి వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ప్రియతముల నుంచి శుభ సందేశాలు అందుకుంటారు. రక్షణ, న్యాయ రంగాల వారికి శుభప్రదం.

**మకరరాశి(డిసెంబర్22-జనవరి21):** వ్యవసాయం, వ్యాపార రంగంలోని వారికి నిధులు సర్దుబాటవుతాయి. సహోద్యోగుల ఆంతరంగిక విషయాలు చర్చకు వస్తాయి. విందు, వినోదాలతో ఉల్లాసంగా గడుపుతారు. ఉద్యోగుల నియామకాలకు అనుకూలం.

**కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18):** ప్రేమానుబంధాలు బలపడతాయి. చిన్నారులు, ప్రియతముల విషయాల్లో శుభ పరిణామాలు సంభవం. పెట్టుబడులు లాభిస్తాయి. వివాహాది, శుభకార్యాల్లో పాల్గొంటారు. సంకల్పం నెరవేరుతుంది.

**మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20):** గృహారంభ, ప్రవేశాలకు అనుకూలం. వేడుకలకు ఏర్పాట్లు చేస్తారు. సీట్లు, స్థలం మార్పు కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. చేపట్టిన పనులు పట్టుదలతో పూర్తిచేస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

# అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు

- స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్




గౌరవ వందనం స్వీకరిస్తున్న ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్

**ఆంధ్రజ్యోతి-కామారెడ్డి:** రాష్ట్రంలో అభివృద్ధి, ప్రజాసంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు పోతుందని ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ అన్నారు. భారత జాతీయోద్యమ స్ఫూర్తితో అహింస మార్గంలో, శాంతియుతంగా పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామన్నారు. సాధారణంగా కొత్తగా ఏర్పడిన రాష్ట్రాలు అంత తొందరగా కుదురుకోవని కానీ ఈ పరిస్థితిని రాష్ట్రం సమర్థవంతంగా అధిగమించిందన్నారు. 2016-17 ఆర్థిక సంవత్సరంలో 21శాతం వృద్ధి రేటుతో దేశంలోనే ఆగ్రగామిగా నిలిచామన్నారు. ప్రధానంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేస్తుందన్నారు. మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, ప్రాజెక్టుల రీడిజైన్, డబుల్‌బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం తదితర అభివృద్ధి పథకాలతో రాష్ట్రం ముందుకు దూసుకెళ్తుందని ఆయన పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని ఇందిరాగాంధీ స్టేడియంలో స్వతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకలకు ప్రభుత్వవిప్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. జిల్లా వ్యాప్తంగా 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రభుత్వవిప్‌తో పాటు ఎంపీ బీబీ పాటిల్, ఎమ్మెల్యే హన్మంత్‌షిండె, కలెక్టర్ సత్యనారాయణ, ఎస్పీ శ్వేతారెడ్డి, జేసీ సత్తయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలను ఉద్దేశించి విప్ మాట్లాడుతూ రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి సాధించాలంటే రైతు బాగుండాలి. రైతులకు ముఖ్యంగా నీరు, విద్యుత్, పెట్టుబడి కావాలి. ఇలా రైతులను ప్రోత్సహించేందుకై యేటా బ్యాంకుల ద్వారా రుణాలు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ ఖరీఫ్‌లో 1,05,472 మంది రైతులకు రూ. 445.99 కోట్ల పంట రుణాలు మంజూరు చేయడం జరిగిందన్నారు. వర్షాభావ పరిస్థితుల కారణంగా పంట నష్టపోయిన 1,58,593 మంది రైతులకు రూ.42.44 కోట్ల నష్టపరిహారంగా రైతుల ఖాతాలో నేరుగా జమ చేయడం జరిగిందన్నారు. వచ్చే ఖరీఫ్ నుంచి పంటల పెట్టుబడులకై ఎకరానికి రూ.4వేల చొప్పున ప్రభుత్వం రైతుల ఖాతాలో జమ చేసేందుకు పథక రచన చేస్తున్నామన్నారు. రూ.16.65 కోట్ల నిధులతో సబ్సిడీపై వ్యవసాయ యంత్రాలను రైతులకు అందజేయడం జరిగిందన్నారు. అదే విధంగా సబ్సిడి విత్తనాలను, ఎరువులను సరఫరా చేశామన్నారు.

### రూ.27.8 కోట్లతో గొర్రెల పంపిణీ..

గొల్లకుర్మల అభివృద్ధికై ప్రభుత్వం గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రారంభించిందన్నారు. జిల్లాలో ఇప్పటివరకు రూ.27.8 కోట్ల నిధులతో 2,167 గొర్రెల యూనిట్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. జిల్లాలో మత్స్య సంపద అభివృద్ధికై కోటి 77లక్షల చేప పిల్లలను 186 చెరువుల్లో వేయడానికి చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఇందుకు రూ.23 కోట్లు మంజూరు చేశామన్నారు.

### 565 చెరువుల్లో పనులు పూర్తి..

చెరువుల పునరుద్ధరణకై ప్రభుత్వం మిషన్ కాకతీయ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. జిల్లాలో మిషన్ కాకతీయ కింద 2 విడతల్లో 754 చెరువుల్లో పనులు చేపట్టగా 565 చెరువుల్లో పనులు పూర్తి చేయడం జరిగిందన్నారు. మిషన్ కాకతీయ 3వ విడతలో రూ.76.59 కోట్లతో 185 చెరువుల పునరుద్దరణ, శాశ్వత మరమ్మతులకై అనుమతులు లభించిందన్నారు. కామారెడ్డి జిల్లాలను సస్యశ్యామలం చేయడానికై ఉపయోగపడే ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకాన్ని ప్రారంభించామన్నారు. ఈ పథకం ద్వారా జిల్లాకు 22వ ప్యాకేజీ ద్వారా గోదావరి జలాలు వస్తాయన్నారు. వీటి ద్వారా కామారెడ్డి, ఎల్లారెడ్డి, బాన్సువాడ నియోజకవర్గ పరిధిలో 1.87లక్షల ఎకరాలకు సాగు నీరందుతుందన్నారు.

### సంక్షేమ పథకాల్లో ముందంజ..

రాష్ట్రం ఏర్పడి మూడు సంవత్సరాలు పూర్తవుతున్న నేపథ్యంలో అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీఠ వేస్తోంది. ప్రజలు, ఉద్యోగులు, రైతులు, వృత్తి పని వారి అవసరాలను గుర్తించి వారి సంక్షేమానికి రాష్ట్ర ఆదాయంలో సగభాగం కేటాయిస్తున్నాం. జిల్లాలో 2.46 లక్షల రేషన్ కార్డు దారులకు రూపాయికి కిలో బియ్యాన్ని సరఫరా చేస్తున్నాం. జిల్లాకు 2015-16 సంవత్సరానికి 2,675 డబుల్‌బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాలకు రూ. 167.78 కోట్లు మంజూరయ్యాయని ఇందులో బాన్సువాడ, బీర్కుర్ మండలాల్లో 255 ఇండ్ల నిర్మాణాలు వివిధ దశల్లో ఉన్నాయన్నారు. 15 డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యాయన్నారు. కామారెడ్డి, జుక్కల్ నియోజకవర్గాల్లో నిర్మాణ దశలో ఉన్నాయన్నారు. ఆసరా పథకం కింద రూ.2.63 కోట్లు పించన్లను లబ్ధిదారులకు ప్రతీ నెలా పంపిణీ చేస్తున్నామన్నారు. రూ.3 కోట్ల జీవన భృతి కింద బీడీ కార్మికులకు అందిస్తున్నామన్నారు. 3,767 ఒంటరి మహిళలకు ప్రతీ నెలా రూ. 37.67 లక్షలు పంపిణీ చేస్తున్నామన్నారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్‌పథకం కింద జిల్లాలో 942 మంది లబ్ధిదారులకు రూ.7.7 కోట్ల డబ్బులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. 630 స్వయం సహాయక మహిళా సంఘాలకు రూ.14.30 కోట్ల రుణ సహాయం అందించామన్నారు. స్త్రీ నిధి సహకారబ్యాంకుల ద్వారా 293 సంఘాలలోని 3534 మంది సభ్యులకు రూ.9.46 కోట్లు రుణాలు మంజూరు చేశామన్నారు. భూమి లేని 29 మంది దళితులకు 75 ఎకరాల భూమిని ఈ సంవత్సరం పంపిణీ చేయడం జరిగిందన్నారు.

### కామారెడ్డి జిల్లాను పచ్చగా మారుస్తాం..

ఆకుపచ్చని కామారెడ్డి జిల్లాగా మార్చేందుకు చర్యలు చేపడుతున్నాం. ప్రభుత్వం హరితహారం పెరిట కోట్లాది మొక్కలను నాటేందుకు చర్యలు తీసుకుంటుంది. దీనిలో భాగంగా జిల్లా వ్యాప్తంగా 1.35 కోట్ల మొక్కలు నాటడమే లక్ష్యంగా ఇప్పటివరకు 93.75లక్షల మొక్కలు నాటడం జరిగిందన్నారు. 98 గ్రామ పంచాయతీల్లో వందశాతం మొక్కలు నాటడం జరిగిందన్నారు. మహాత్మా గాంధీ జాతీయ, గ్రామీణ ఉపాధి పథకం ద్వారా జిల్లాలో ఇప్పటివరకు 2,26,579 కూలీలకు 56.23 లక్షల పనిదినాలు కల్పించామన్నారు. ఇందుకుగాను కూలీలకు రూ.73.49 కోట్లు వేతనాలు చెల్లించమన్నారు. జిల్లాలోని 112గ్రామ పంచాయతీల్లో వందశాతం మరుగుదొడ్లు నిర్మించడం జరిగిందన్నారు.

### విద్య, వైద్యానికి ప్రాధాన్యం..

జిల్లాను విద్య రంగంలో మరింత అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక దృష్టి సాధించామన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోవిద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించడంతో పాటు సన్న బియ్యాన్ని సంక్షేమ హాస్టల్‌లకు సరఫరా చేస్తున్నామన్నారు. 174 పాఠశాలల్లో డిజిటల్ విద్యనందించడం జరుగుతుందన్నారు. ఈ సంవత్సరంలో జిల్లాలో రెండు బీసీ బాలికల, బాలుర గురుకుల పాఠశాలలను ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రజా ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించామని ప్రభుత్వ ఆసుపత్రులను కార్పొరేట్ ఆసుపత్రుల స్థాయిలో సదుపాయాలను రోగులకు కల్పిస్తున్నామన్నారు. తల్లీబిడ్డలకు అవసరమైన 15 వస్తువులు అందించేందుకు కేసీఆర్ కిట్ పథకాన్ని ప్రారంభించామన్నారు. ఇప్పటివరకు జిల్లాలో 1,116 కేసీఆర్ కిట్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. పేద గర్భిణులకు 4 విడతల్లో రూ.12 వేలు అందించాలని నిర్ణయించామన్నారు.

### ఇంటింటికీ 'భగీరథ' నీళ్లు..

జిల్లాలోని ఇంటింటికీ స్వచ్ఛమైన మిషన్ భగీరథ నీళ్లను అందించనున్నామన్నారు. జిల్లాలో చేపడుతున్న మిషన్ భగీరథ పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. సింగూరు సెగ్మెంట్ నీటి శుద్ధి ప్లాంటు సెప్టెంబరు 30 వరకు, ఎస్సారెస్పీ నీటి శుద్ధి ప్లాంట్లు అక్టోబరు 30 వరకు పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు 43 నివాస ప్రాంతాలకు తాగునీరు సరఫరా చేయడం జరుగుతుందని, అక్టోబరు 30 లోగా 88 నివాస ప్రాంతాలకు డిసెంబరు 31లోగా 703 నివాసపు ప్రాంతాలకు తాగునీరందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

### నూతన కలెక్టరేట్‌కు రూ.35 కోట్లు..

కామారెడ్డి జిల్లా కేంద్రంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఒకే చోట ఉండే విధంగా నూతన కలెక్టరేట్ కాంప్లెక్స్ భవన నిర్మాణానికి రూ.35 కోట్ల నిధులు మంజూరయ్యాయన్నారు. టెండర్ దశలో ఉన్నాయన్నారు. పీఎంజీఎస్‌వై, నాబార్డ్ నిధుల ద్వారా 33 రోడ్ల నిర్మాణ పనులకు రూ.66.36 కోట్లు మంజూరయ్యాయన్నారు. గ్రామీణ రోడ్ల నిర్మాణం, మరమ్మతులకు 345 పనులకు రూ.202.35 కోట్లు మంజూరయ్యాయన్నారు. గ్రామీణ ఉపాధిహామీ పథకం ద్వారా 612 సీసీ రోడ్లకు రూ.29.41 కోట్లు మంజూరు కాగా 210 అంగన్‌వాడీ భవనాల నిర్మాణాలకు రూ.16.8 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. జిల్లాలో సాదాబైనామాల అమలులో 93.3శాతం ప్రగతి సాధించామన్నారు.

### కామారెడ్డి పట్టణ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

కామారెడ్డి పట్టణాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించామని పట్టణంలో ప్రధాన రోడ్ల నిర్మాణం, పార్కింగ్ స్థలాలు, పార్కులు, డంపింగ్ యార్డులు, సీసీ కెమెరాల ఏర్పాట్లు చేపట్టడం జరుగుతుందన్నారు. పట్టణంలో వివిధ ప్రాంతాలను చెత్త రహిత ప్రదేశాలుగా ప్రకటించి చెత్తను రోడ్లపై వేయకుండా నిషేదించడం జరిగిందన్నారు. స్మృతి వనాల ఏర్పాటుకు 2 ఎకరాల స్థలం కేటాయించడం జరిగిందన్నారు. టీఎస్‌ఐపాస్ కింద జిల్లాలో 46 పరిశ్రమలకు సంబంధించి 137 దరఖాస్తులు రాగా 99 దరఖాస్తులకు అనుమతులు ఇచ్చామన్నారు. బతుకమ్మ పండుగను పురస్కరించుకొని జిల్లాలో తెల్ల రేషన్ కార్డులు ఉన్న మహిళలకు 3.31 లక్షల చీరలను పంపిణీ చేయనున్నామన్నారు.

### శాంతి భద్రతల పరిరక్షణకు కృషి ..

జిల్లాలో శాంతి భద్రతల పర్యావేక్షణకు జిల్లా పోలీసు శాఖ ప్రత్యేక కృషి చేస్తుందన్నారు. శాంతి భద్రతల నిర్వహణలో పోలీసు, రెవెన్యూ యంత్రాంగాలు తీసుకుంటున్న చర్యలు అభినందనీయమన్నారు. కామారెడ్డి జిల్లాను వందశాతం నాటుసారా రహిత జిల్లాగా ప్రకటించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో మణిమాల, ఆర్డీవో శ్రీను, డీఎస్పీ ప్రసన్నరాణి, డీఈవో మదన్‌మోహన్, పీడీ చంద్రమోహన్‌రెడ్డి, బీసీ, ఎస్సీ, ఎస్టీ సంక్షేమాశాఖ అధికారులు దేవీదాస్, గంగాధర్, నీటి పారుదలశాఖ అధికారి బన్సీలాల్, వ్యవసాయా శాఖ అధికారి నాగేంద్రయ్య, ప్రజాప్రతినిధులు సుష్మ, ముజీబుద్దిన్, ఎంపీపీలు, జడ్పీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# 'సహకార' ఎన్నికలు సకాలంలో జరిగేనా?

**● ప్రస్తుత పాలక వర్గాల పదవీకాలం 6 నెలలే ● ఇంత వరకు ప్రారంభం కాని ప్రక్రియ ● వాయిదాకే ఎక్కువ అవకాశం**

**కామారెడ్డి:** సహకార ఎన్నికలు ఈసారి సకాలంలో నిర్వహించడంపై అందరిలో సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు మరో 6నెలలు మాత్రమే పదవి కాలం ఉంది. ఎన్నికలు సకాలంలో జరగాలంటే 6నెలల ముందు నుంచే దీనికి సంబందించిన ప్రక్రియ మొదలు కావాల్సి ఉంటుంది. ప్రభుత్వం నుంచి ఇంతవరకు ఎలాంటి అదేశాలు లేకపోవడంతో ఎన్నికలు వాయిదా పడడానికి ఎక్కువ అవకాశాలు ఉన్నట్లు నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలో మొత్తం 141ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు ఉన్నాయి. వీటిలో రెండు మత్స్య సహకార సంఘాలు కూడా ఉన్నాయి. 2013 జనవరి31న, ఫిబ్రవరి 2న రెండు విడతల్లో ఈ సంఘాలకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్నికలు నిర్వహించింది. 2013 ఫిబ్రవరి 18న జిల్లా కేంద్ర సహకార బ్యాంకుకు, జిల్లా సహకార మార్కెటింగ్ సంస్థకు ఎన్నికలు నిర్వహించారు. ఈ రెండిటికి కూడా జిల్లా స్థాయిలో పాలకవర్గాలు ఏర్పడ్డాయి.

**● వచ్చే జనవరిలోనే సహకార సంఘాలకు ఎన్నికలు జరగాలి..**

జిల్లాలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం వచ్చే జనవరిలో సహకార ఎన్నికలు జరగాలి. దీనికి సంబందించిన ప్రక్రియ ఇప్పుడు ప్రారంభం అయితేనే సకాలంలో ఎన్నికలు జరుగుతాయి. సంఘాల్లో సభ్యుల వివరాలు, పుస్తకాల అప్‌డేట్, ఇతర వివరాలు కూడా సేకరించే పనులు ప్రారంభించాలి కానీ ఇంతవరకు కూడా ప్రభుత్వం నుంచి జిల్లాలకు ఎలాంటి సమాచారం అందలేదు.

**● మారిన పరిస్థితి..**

జిల్లాల పునర్విభజన కారణంగా ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ఉన్న సహకార సంఘాలన్ని రెండు జిల్లాల పరిధిలోకి వెళ్లాయి. కామారెడ్డి జిల్లాలో 55, నిజామాబాద్ జిల్లాలో 86 సంఘాలు ఉన్నాయి. కొత్తగా ఎన్నికలు నిర్వహిస్తే పాత జిల్లాల స్థాయిలో నిర్వహిస్తారా, కొత్త జిల్లాల పరిధిలో నిర్వహిస్తారా అనే విషయంలో ఇంతవరకు ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పష్టత రాలేదు. కొత్త జిల్లాల స్థాయిలో ఎన్నికలు నిర్వహించాలంటే సహకార బైలాలో పలు మార్పులు చేయాల్సి ఉంటుంది. అర్‌బీఐ, రాష్ట్ర ప్రభుత్వం కూడా ఈ విషయంలో పలు నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుంది. ఇలాంటి అనేక సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉన్నందున ఎన్నికలు సకాలంలో నిర్వహించడం కష్టమే. అందుకే ప్రస్తుతం సహకార సంఘాలు, డీసీసీబీలు, డీసీఎంఎస్‌ల పాలకవర్గం గడువును మరో 6 నెలల పాటు పొడగించే అవకాశం ఉన్నట్లు సమాచారం. పాలకవర్గాల పదవి కాలం గడువు సమీపిస్తుండడంతో ప్రభుత్వం తీసుకునే నిర్ణయం గురించి అధ్యక్షులు, పాలకవర్గ సభ్యులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

**● కొత్త మండలాల సమచారం కోరిన కమిషనర్..**

జిల్లాల పునర్విభజన జరిగిన తర్వాత ఏర్పడిన కొత్త మండలాలకు సంబందించిన సమాచారాన్ని సహకారశాఖ కమిషనర్ సంబంధిత జిల్లాల అధికారులను కోరినట్లు సమాచారం. దీని ప్రకారం కామారెడ్డి జిల్లాలో రాజంపేట్, రామారెడ్డి, బీబీపేట్, నస్రూల్లాబాద్, పెద్దకోడప్‌గల్ కొత్తగా ఏర్పడిన మండలాల్లో సహకార సంఘాలు ఎన్ని ఉన్నాయి అస్సలే లేని మండలాలు ఎన్ని ఉన్నాయి. వీటికి సంబందించి ఒక్కో సహకార సంఘం పరిదిలో ఎన్ని గ్రామాలు ఉన్నాయి, ఎంతమంది సభ్యులు ఉన్నారనే సమాచారం సేకరిస్తుంది. మండలానికి కనీసం ఒక్క సంఘం అయిన ఉండాలనేది ప్రభుత్వ లక్ష్యంగా ఉన్నట్లు తెలుస్తుంది.

**ఎన్నికలకు సంబంధించి ఎలాంటి సమాచారం రాలేదు..**




సహకార సంఘాల ఎన్నికలకు సంబంధించి ప్రభుత్వం నుంచి ఇంతవరకు ఎలాంటి సమాచారం లేదు. ఏదైన సమాచారం వస్తే తెలియజేస్తాం. ఎన్నికలకు సంబంధించిన నిర్ణయం ప్రభుత్వం తీసుకుంటుంది.

**- గంగాధర్, జిల్లా సహకార శాఖ అధికారి, కామారెడ్డి**




నిజామాబాద్ జిల్లా కేంద్రంలో విద్యార్థుల నృత్య ప్రదర్శనలు


వేడుకలను వీక్షిస్తున్న కలెక్టర్ కూతురు, కొడుకు


కామారెడ్డి జిల్లా కేంద్రంలో విద్యార్థుల నృత్య ప్రదర్శనలు





# జయహో..

- ఉభయ జిల్లాల్లో వాడవాడలా రెపరెపలాడిన మువ్వన్నెల జెండా
- జాతీయ జెండాను ఆవిష్కరించిన ప్రజాప్రతినిధులు, అధికారులు
- అలరించిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు
- ఆకట్టుకున్న ఆయా శాఖల శకటాల ప్రదర్శన
- ఆయా జిల్లాల అభివృద్ధిపై మంత్రి పోచారం, విప్ గోవర్ధన్ ప్రసంగం

ఉభయ జిల్లాల్లో మువ్వన్నెల జెండా వాడవాడలా రెపరెపలాడింది. 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో ఘనంగా జరుపుకున్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి, కామారెడ్డి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ విప్ గం పగోవర్ధన్, జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. జిల్లాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులపై వివరించారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి.




బాన్సువాడలో జాతీయజెండాకు వందనం చేస్తున్న భాస్కర్‌ఎడ్డి


వేడుకల్లో విద్యార్థుల విన్యాసం


మహిళా శిశు సంక్షేమ శాఖ శకటం


నిజామాబాద్ జిల్లా ఉద్యానవన శాఖ శకటం


వ్యవసాయ శాఖ శకటం


కామారెడ్డి డీఆర్‌డీఏ శాఖ శకటం


నీటి పారుదల శాఖ శకటం


నిజామాబాద్ నగర పాలక సంస్థ శకటం


నిజామాబాద్‌లో వేడుకలకు హాజరైన మేయర్ ఆకుల సుజాత, ఎమ్మెల్యే బిగాల, జడ్పీ చైర్మన్ దఫేదార్ రాజు


నిజామాబాద్‌లో విద్యార్థుల నృత్యప్రదర్శనలను తిలకిస్తున్న మంత్రి పోచారం, కలెక్టర్ యోగితారాణా


పంచాయతీ రాజ్ శాఖ శకటం








నిజామాబాద్ జిల్లా క్రేందంలో విద్యార్థినుల నృత్యప్రదర్శన


కామారెడ్డి జిల్లా క్రేందంలో డ్యాన్స్ చేస్తున్న చిన్నారులు


స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలో చిన్నారులు



## మండల టాపర్‌కు గోల్డ్ మెడల్, నగదు అందజేత

**బాన్సువాడ:** మండలంలోని బుడ్మి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతిలో మండల టాపర్ గా మార్కులు సాధించిన ఏ.శ్రీనివాస్ అనే విద్యార్థికి బాన్సువాడ ఏఎంసీ చైర్మెన్ నార్లసురేష్ గోల్డ్ మెడల్‌తో పాటు, 5వేల నగదును అందజేశారు. చైర్మెన్ నార్ల సురేష్ తండ్రి కీ. శే.. నార్ల రాములు జ్ఞాపకార్థం గోల్డ్‌మెడల్‌తో పాటు, నగదును అందజేసినట్లు ఆయన తెలిపారు. 10వ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించి, బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

**ఇంటర్వ్యూ**

## అగ్ని ప్రమాదాల నివారణ మనందరి బాధ్యత



జంగయ్య, అగ్ని మాపక శాఖ అధికారి

**ఆంధ్రజ్యోతి:** అగ్ని ప్రమాదాల నివారణపై ప్రజల్లో మీరు ఎలాంటి అవగాహన కల్పిస్తున్నారు?

**ఎస్ఎఫ్‌వో:** అగ్ని ప్రమాదాల నివారణపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నాం. బహిరంగ ప్రదేశాల్లో పొగత్రాగడం, చెత్తను ఎక్కడ బడితే అక్కడ కాల్చడం వంటివి చేయరాదు. గృహిణులు రాత్రివేళల్లో గ్యాస్ రెగ్యులేటర్‌ను, షాపు యజమానులు మేయిన్ స్విచ్ ఆఫ్ చేసి వెళ్లాలి.

**ఆంధ్రజ్యోతి:** కార్యాలయంలో సిబ్బంది కొరత ఏమైనా ఉందా ?

**ఎస్ఎఫ్‌వో:** కార్యాలయంలో 9 పోస్టులు ఖాళీగానే ఉన్నాయి.

**ఆంధ్రజ్యోతి:** హరితహారం పథకంలో మొక్కలకు మీరు నీరందిస్తున్నారా ?

**ఎస్ఎఫ్‌వో:** మొక్కలకు ఎప్పటికప్పుడు నీరందిస్తూ సంరక్షిస్తున్నాం.

**ఆంధ్రజ్యోతి:** ప్రజలకు అగ్ని ప్రమాదాల నివారణ పట్ల మీరు ఇచ్చే సలహాలు, సూచనలు ?

**ఎస్ఎఫ్‌వో:** ఎక్కడైనా అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు వెంటనే 101కి ఫోన్ చేసి సమాచారం అందించాలి. ప్రజలు పెట్రోల్ బంక్‌ల్లో సెల్‌ఫోన్ వాడరాదు. బ్యాంకింగ్, సినిమా హాళ్లు, గ్యాస్ గోదాములు, ఫంక్షన్‌హాల్‌లో ఫైర్ ఎక్సిటింగ్ మిషన్‌లను అమర్చుకోవాలి.

**లెన్స్ స్టోరీ**

## సీసీ రోడ్డు ఏర్పాటు



బురదమయంగా మారిన రోడ్డు

బాన్సువాడ పట్టణంలోని డైలీ మార్కెట్ నుంచి గ్రామపంచాయతీ వెళ్లె రోడ్డులో సీసీ రోడ్డు నిర్మించకపోవడంతో రోడ్డు బురదమయంగా మారింది. చిన్నపాటి వర్షానికే రోడ్డు అంతా బురదగా మారడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇప్పటికైనా సీసీ రోడ్డు నిర్మించి బురదమయాన్ని తొలగించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

(-బాన్సువాడ)

# బాన్సువాడ పట్టణంలో కుక్కల స్వైరవిహారం

● కాలనీల్లో ప్రజలను కరుస్తున్న వైనం ● కుక్కల అరుపులతో రాత్రి వేళలో నిద్ర కరువు ● పట్టించుకోని అధికారులు

**బాన్సువాడ:** పట్టణంలో రోజురోజుకు కుక్కల స్వైర విహారం విపరీతంగా పెరుగుతుంది. ఏ కాలనీల్లో చూసినా కుక్కల స్వైర విహారంతో ప్రజలు భయందోళనలకు గురవుతున్నారు. పట్టణంలోని పలు కాలనీల్లో ఇంటి నుంచి బయటకు వెళ్దామంటే కుక్కలు మీద పడి కరుస్తున్నాయని కాలనీవాసులు వాపోతున్నారు. సాయంత్రం వేళలో కాలనీలలో చిన్నారులు ఆడుకునే సమయంలో కుక్కలు గుంపులుగా వచ్చి చిన్నారులపై దాడి చేస్తున్నాయని, దీంతో ఆసుపత్రిల పాలవుతున్నారని చిన్నారుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటివరకు కుక్కల దాడుల్లో చాలామంది చిన్నారులు గాయాలపాలై, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని తల్లిదండ్రులు పేర్కొంటున్నారు. గ్రామపంచాయతీ అధికారులు మాత్రం చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వినవస్తున్నాయి. కుక్కల నివారణ కోసం గ్రామపంచాయతీ అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని ప్రజలు పేర్కొంటున్నారు. గత కొన్ని నెలలుగా కుక్కల బెడద పట్టణంలో విపరీతంగా ఉందని, దీంతో చాలామంది ప్రజలు ఆసుపత్రుల్లో చికిత్సలు పొందుతున్నారని వాపోయారు. అంతేకాకుండా కుక్కల అరుపులతో రాత్రివేళలో నిద్ర కూడా కరువయ్యాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. గ్రామపంచాయతీ అధికారుల దృష్టిలో ఉన్నప్పటికి కుక్కలను నియంత్రించడంలో చర్యలు తీసుకోకపోవడం భాదకరమన్నారు. పట్టణంలోని కాలనీలలో కుక్కల బెడదను నియంత్రించి చిన్నారులు, ప్రజలు కుక్కల కాటుకు గురి కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి కుక్కల బెడదను తొలగించాలని ప్రజలు వేడుకుంటున్నారు.




బాన్సువాడ పట్టణంలో స్వైర విహారం చేస్తున్న కుక్కలు

## '31 లోగా వరిపంట ఇన్సూరెన్స్ చెల్లించండి'

**మద్నూర్:** మండలంలోని వరిపంట వేసిన రైతులు ఆగష్టు 31వరకు ఫసల్‌బీమా చెల్లించవచ్చని మండల వ్యవసాయ అధికారిణి స్వప్న తెలిపారు. కేంద్రప్రభుత్వం అన్ని పంటలకు ఫసల్ బీమా యోజనా పథకం కల్పించిందని వరి పంటకు మాత్రమే ఇన్సూరెన్స్ చెల్లించే అవకాశం ఉందని ఆమె తెలిపారు. వరి పంట ఎకరానికి రూ.580లు ఇన్సూరెన్స్ చెల్లించాలని గ్రామ యూనిట్‌గా నష్టపరిహారం అందుతుందని ఆమె సూచించారు. వరి రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

### రైతుల భూసర్వేలో వ్యత్యాసం

మండలంలోని రైతులకు సంబంధించిన భూముల సర్వేలో వ్యవసాయ అధికారులకు, రెవెన్యూ పట్టా పాసుబుక్కుల ప్రకారం 3349 ఎకరాల్లో భూమి వ్యత్యాసం ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఇంతకు ముందు రైతు సమగ్ర సర్వే ప్రకారం 17వేల ఎకరాలు రాగా రెవెన్యూ రికార్డుల ప్రకారం 19వేలు ఉన్నట్లు సర్వేలో తేలింది. ఆ వ్యత్యాసం భూములను సరి చేయడానికి రెవెన్యూ అధికారులు గ్రామ గ్రామాన సర్వే నిర్వహిస్తున్నారు.

## బీర్కూర్‌లో యథేచ్ఛగా మాంసం విక్రయాలు

● స్వాతంత్ర్య దినోత్సవం రోజున అమ్మకం ● పట్టించుకోని అధికారులు

**బీర్కూర్:** స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా ఒకవైపు వేడుకలు జరుపుకుంటుంటే బీర్కూర్ మండల కేంద్రంలో మాత్రం మాంసం విక్రయాలు యథేచ్ఛగా జరిగాయి. సంభందిత అధికారులెవ్వలరు పట్టించుకోకపోవడంతో మాంసం విక్రయదారులు మేక, కోడి మాంసాన్ని విక్రయించారు. స్వాతంత్ర దినోత్సవం నాడు మాంసాహారం తినకూడదు, విక్రయించకూడదు అనే నిబంధనలు ఉన్నప్పటికి మంగళవారం బీర్కూర్‌లో వారంతపు సంత ఉండడం వల్ల యథేచ్ఛగా విక్రయాలు కొనసాగాయి. దీంతో పలువురు విస్మయం వ్యక్తం చేశారు. స్వాతంత్ర దినోత్సవం నాడు కూడా మాంసం విక్రయాలు జరపడం ఎంత వరకు సమంజసం అని పలువురు ప్రశ్నిస్తున్నారు.



బీర్కూర్ మాంసం విక్రయిస్తున్న దృశ్యం

## కల్తీకల్లుకు స్వస్తి పలుకుదాం: ఎక్సైజ్ సీఐ

**బిచ్కుంద:** కల్తీ కల్లు తయారీకి స్వస్థి పలికి ప్రజలకు స్వచ్ఛమైన చెట్ల కల్లును అందిద్దామని బిచ్కుంద ఎక్సైజ్ సీఐ సుధాకర్ అన్నారు. మంగళవారం మండలంలో గీత కార్మికులకు అధికంగా కల్లు ఉత్పత్తి అయ్యే గిలకతాడు, చెట్ల మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భగా ఎక్సైజ్ సీఐ సుధాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడే కల్తీ వ్యాపారాలపై ఉక్కుపాదం మొపడం జరుగుతుంది. అలాగే గీత కార్మికులను ఆదుకునేందుకు ఈత వనాలను గిలకతాడు, కల్లు ఉత్పత్తి చెట్లను ఉచితంగా అందిస్తుందని తెలిపారు. వాటి సంరక్షణ బాధ్యత చేపట్టి వ్యాపారపరంగా గీత కార్మికులు అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిచ్కుంద ఎక్సైజ్ సిఐ సుదర్శన్ , గీతాకార్మికులు నర్సాగౌడ్, గంగాగౌడ్, బాబాగౌడ్, నాగేష్‌గౌడ్, హన్మాగౌడ్, తదితరులు పాల్గొన్నారు.



మొక్కలను అందజేస్తున్న ఎక్సైజ్ సీఐ

## కొలువుదీరేందుకు సిద్ధమవుతున్న గణనాథులు



పిట్లం మండల కేంద్రంలోని గణనాథుల విక్రయకేంద్రం

**పిట్లం:** మండలంలో వినాయక చవితిని పురస్కరించుకోని వివిధ మండపాల్లో కొలువుదీరేందుకు గణనాథులు సిద్దం అవుతున్నాయి. మండలకేంద్రంలో 15విక్రయ కేంద్రాలు, ఒక తయారీ కేంద్రం ఏర్పాటు చేయడంతో చుట్టు ప్రక్కల గ్రామాల యువకులు ఆసక్తి చూపతూ వారి వారి గనణనాథులను ముందస్తుగా కొనుగోలు చేసుకుంటున్నారు. వ్యాపారులు గత యేడాదికి మించి వ్యాపారం కొనసాగుతుందని, పక్క జిల్లాల నుంచి వచ్చి మరీ కొనుగోలు చేసుకుంటున్నారని పేర్కొన్నారు. ఇటీవల కేంద్రప్రభుత్వం నూతనంగా విధించిన జీఎస్టీ ప్రభావంతో ధరలు కొంత వరకు పెరిగాయని, అయినప్పటికి విక్రయాలు తగ్గలేదని విగ్రహాల తయారీదారులు పేర్కొంటున్నారు.

## ఎంఆర్ వ్యాక్సిన్ టీకాలపై అవగాహన

**జుక్కల్:** మండల ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో మంగళవారం డా. మోహన్ (ఎంఆర్) తట్టు, రూబెల్లా వ్యాధులపై, ఎంఆర్‌వ్యాక్సిన్ టీకాలపై అవగాహన కల్పించారు. ఆరోగ్య కార్యకర్తలు ఎంఆర్ వ్యాక్సిన్‌పై పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. 9నెలల నుంచి 15 సంవత్సరాల లోపు చిన్నారులకు ఎంఆర్ వ్యాక్సిన్ టీకాలు ఇవ్వాలనీ అన్నారు. ఈ నెల 17 నుంచి అన్ని ప్రభుత్వ పాఠశాలలో అంగన్‌వాడీ సెంటర్లు, టీకాలు ఇవ్వాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు విమలేశ్వరీ, సావిత్రి, శోభ, అంబిక పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న అధికారి

## ప్రజల మేలు కోరి వాటర్‌ప్లాంట్ ఏర్పాటు: ఎంపీపీ

**పిట్లం:** మండలం రాంపూర్ కలాన్ గ్రామస్థులు ఎన్‌ఆర్ఐ పట్లో నరేందర్‌రెడ్డి తన స్వంత గ్రామప్రజల మేలు కోరి ఉచితంగా స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు వాటర్‌ప్లాంటు ఏర్పాటు చేయడం గ్రామస్థుల అదృష్టమని పిట్లం మండల ఎంపీపీ రజినికాంత్‌రెడ్డి అన్నారు. ఆయన మంగళవారం రాంపూర్ కలాన్ గ్రామస్థులు కీ.శే పట్లోల ప్రభారెడ్డి జ్ఞాపకార్థంగా వారి కుమారులు ఎన్‌ఆర్ఐ నరేందర్‌రెడ్డి, రాజిరెడ్డి, సురేందర్‌రెడ్డిల సహాకారంతో గ్రామస్థుల బాగుకోరి విదేశాల్లో ఉంటు తన స్వంత గ్రామాన్ని మరువకుండా గ్రామ అభివృద్దికి కృషి చేయడం గ్రామస్థుల అదృష్టమని ఎంపీపీ అన్నారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో గ్రామ టీఆర్ఎస్ అధ్యక్షుడు నారాయన్‌రెడ్డి, ఎంపీటీసీ జ్యోతిశ్రావణ్, కాశీరాం, సంజీవ్‌రెడ్డి, సాయిరెడ్డి, సాయాగౌడ్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేతాజీ నగర గణేశ్ ఉత్సవ కమిటీ ఎన్నిక

**పిట్లం:** మండల కేంద్రంలో గల నేతాజీ నగర్ కాలనీలో మంగళవారం కాలనీ వాసులు నూతన గణేశ్ ఉత్సవ కమిటీని ఎన్నుకున్నారు. ఈ కమిటీలో అధ్యక్షుడిగా రమేష్‌గౌడ్, ఉపాధ్యక్షుడు రాజవేఖర్, కార్యదర్శి కుమ్మరి సుదాకర్, చుక్కల శ్రీనివాస్, కోశాధికారి గొల్లసాయిలును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవాలను నిర్వహించనున్నారు. ఈ ఎన్నికలలలో కాలనీ పెద్దలు హన్మగంగారం, కోట రాజులు, గంగరాజ మల్లయ్య, మంచి విజయ్, గాండ్ల భాస్కర్, కర్రె భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్వ్యూ

### వర్షాకాలంలో ప్రజలు వైద్యుల సలహాలు పాటించాలి



లక్ష్మణ్, ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుడు, మద్నూర్

**ఆంధ్రజ్యోతి:** ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు ఎన్ని గంటలు సేవలందిస్తున్నారు?

**వైద్యుడు:** రోగులకు 24 గంటలు అందుబాటులో ఉండి వైద్య సేవలందిస్తున్నాం.

**ఆంధ్రజ్యోతి:** మొదటి డ్యూటి మారుమూల మండలంలో చేయడం ఎలా ఫీలవుతున్నారు?

**వైద్యుడు:** పట్టణాలలో కన్నా పల్లెల్లో ఉండి రోగులకు సేవలందించడం నా అదృష్టంగా భావిస్తున్నాను.

**ఆంధ్రజ్యోతి:** మద్నూర్ ఆసుపత్రిలో ఎంత మంది వైద్యులు ఉన్నారు ?

**వైద్యుడు:** ఆసుపత్రిలో ఆరుగురు డాక్టర్లున్నారు.

**ఆంధ్రజ్యోతి:** వర్షాకాలం దృష్ట్యా రోగులకు ఎటువంటి సలహాలిస్తున్నారు?

**వైద్యుడు:** వర్షాకాలంలో రోగులు తమ ఇళ్లలో నీళ్లు వేడి చేసి చల్లార్చుకొని తాగాలి. తమ ఇంటి పరిధిలో మురికి లేకుండా శుభ్రంగా ఉండేలా చూడాలి.

లెన్స్ స్టోరీ

### చేతి పంపులకు మరమ్మతులు చేయించండి!



పాఠశాలలో పనిచేయని బోరు

మద్నూర్ పాఠశాలలో చేతి పంపులు నిరుపయోగంగా మారండంతో విద్యార్థులు మధ్యాహ్నం భోజన సమయంలో ఇంటి నుంచే నీళ్లు తెచ్చుకోవాలసి వస్తుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని విద్యార్థులకు తాగునీటి సమస్యలు తీర్చాలని పిల్లలు, తల్లిదండ్రులు కోరుతున్నారు. (మద్నూర్)

# వాడవాడల ఎగిరిన మువ్వన్నెల జెండా

● డివిజన్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ● ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలు, పాఠశాలల్లో అంబరాన్నంటిన సంబురాలు

**బీర్కూర్/బిచ్కుంద/మద్నూర్/జుక్కల్/పిట్లం/నిజాం సాగర్/బాన్సువాడ:** బాన్సువాడ డివిజన్‌లోని జుక్కల్, మద్నూర్, బిచ్కుంద, పెద్దకోడప్గల్, పిట్లం, నిజాంసాగర్, బీర్కూర్, నసురుల్లాబాద్, బాన్సువాడ మండలాలతో పాటు ఎల్లారెడ్డి, నాగిరెడ్డిపేట మండలాల్లో మంగళవారం 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని అన్నీ గ్రామాల పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచ్‌లతో పాటు ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో మువ్వన్నెల జెండాను ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. పట్టణంలోని ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో రాజేశ్వర్, డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ నర్సింహారావు, తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ గోపి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ రేష్మాబేగం, పోలీస్ స్టేషన్‌లో పట్టణ ఎస్‌హెచ్‌వో శ్రీనివాస్‌రెడ్డి, రూరల్ సీఐ శ్రీనివాస్‌రావు, బాన్సువాడ మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టులో మెజిస్ట్రేట్ శ్రీనివాస్, ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో సూపరింటెండెంట్ శ్రీనివాస్ ప్రసాద్, గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ దొన్కంటి వాణి, టీఆర్ఎస్ కార్యాలయంలో మండల అధ్యక్షుడు మోహన్ నాయక్, రాజీవ్ రోడ్డులో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ గౌడ్, మార్కెట్ కమిటీలో ఏఎంసీ చైర్మన్ నార్ల సురేష్ గుప్త, సీపీఐ కార్యాలయాల్లో నియోజకవర్గ ఇన్‌చార్జీ దుబాస్ రాములు, సీపీఎం కార్యాలయంలో రవీందర్, సొసైటీ కార్యాలయంల్లో చైర్మన్ ఎర్వాల కృష్ణారెడ్డి, ఆర్టీసీ బస్సు డిపోలో మేనేజర్ పురుషోత్తం, ప్రెస్ క్లబ్ కార్యాలయంలో అధ్యక్ష, కార్యదర్శులు, బాన్సువాడ మండలం దేశాయిపేట్ సొసైటి కార్యాలయంలో చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి, బీజేపీ కార్యాలయంలో అధ్యక్షుడు శంకర్ గౌడ్, పంచాయతి రాజ్ కార్యాలయంలో పీఆర్‌ఈఈ తిరుపతయ్య, ఎక్సైజ్ కార్యాలయంలో, విద్యార్థి సంఘాల నాయకులు, జమాతే ఉల్‌మాహింద్ కార్యాలయంలో, రోహిదాస్ సంఘంలో అధ్యక్షుడు అశోక్, ఆర్టీసి దుకాణసముదాయాల భవనంలో అధ్యక్షుడు గంగారెడ్డి జెండాను ఎగురవేశారు. పట్టణంలోని ఆయా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, డ్రిగీ కళాశాల, జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్‌లు, విద్యార్థులు ఘనంగా మువ్వెన్నెల జాతీయా జెండాను ఎగరవేశారు. జెండా పండగ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతి కార్యక్రమాలతో పాటు వివిధ వేషాధారణలతో చూపరులను ఆకట్టుకున్నారు. ఉదయం ప్రభాతబేరి నిర్వహిస్తూ దేశ భక్తి నినాదాలతో పట్టణాన్ని హోరెత్తించారు.



పిట్లం తహసీల్ కార్యాలయంలో జెండా ఎగరవేస్తున్న దృశ్యం



నిజాంసాగర్ తహసీల్ కార్యాలయంలో..



బాన్సువాడ గ్రామపంచాయతీలో..



దేశాయిపేట్ గ్రామంలో..



పట్టణంలో త్రివర్ణపతాక బైక్ ర్యాలీ



పిట్లంలో విద్యార్థుల వేషాధారణ



నసురుల్లాబాద్ తహసీల్ కార్యాలయంలో..



పెద్దకొడప్‌గల్ పోలీసుస్టేషన్‌లో..



బిచ్కుంద ఎంపీడీవో కార్యాలయంలో..



జుక్కల్ తహసీల్ కార్యాలయంలో..



ర్యాలీ నిర్వహిస్తున్న విధ్యార్థులు

# హమాలీ కూలీలకు లైసెన్సుల జారీ

**మద్నూర్:** గత ముప్పై సంవత్సరాలుగా హమాలి పనిచేస్తున్న వారికి ఇప్పటికి మోక్షం లభించింది. మద్నూర్ మార్కెట్ పరిధిలో హమాలి చేస్తున్న వారందరికి చైర్మెన్ సాయాగౌడ్ లైసెన్స్‌లను అందజేశారు. మంగళవారం మద్నూర్ మార్కెట్‌యార్డు పరిధిలో పంద్రాగష్టును పురస్కరించుకుని హామాలీల సమావేశంలో వారికి లైసెన్స్‌లను అందజేశారు. మద్నూర్ మార్కెట్‌యార్డు తరుపున హమాలీలకు లైసెన్స్‌లను ఇష్యూ చేయగా వారికి చైర్మెన్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు తెలంగాణ ప్రభుత్వం ప్రతీ ఒక్క యూనియన్ వారిని ఆదుకుంటుందని గుర్తు చేశారు. మద్నూర్ మార్కెట్‌యార్డు పరిధిలో పనిచేస్తున్న హమాలీలు సంఘంగా ఏర్పడడం వల్లనే లైసెన్స్‌లు పొందగలిగారని ఐకమత్యం చాలా ముఖ్యమైందని గుర్తు చేశారు. గత ముప్పై సంవత్సరాలుగా లైసెన్స్‌లు లేకుండానే హమాలి చేయడం వల్ల ఉపయోగం లేకుండా పోయిందని లైసెన్స్ ఉన్న హమాలీలకు ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందజేస్తుందని అన్నారు.



హమాలీలకు లైసెన్సులు అందజేస్తున్న చైర్మన్

### లైసెన్స్ రావడం సంతోషంగా ఉంది ..



మద్నూర్ మండలంలో గత ముప్పై సంవత్సరాల నుంచి హమాలి పనులు చేస్తున్నా ప్రభుత్వం నుంచి ఎటువంటి సంక్షేమ పథకాలు పొందలేదని ఇప్పుడు లైసెన్స్ పొందడం వల్ల ప్రభుత్వ పథకాలలో భాగస్వాములం అవుతామనడం హర్షించదగ్గ విషయం. ప్రభుత్వ కార్మిక సంఘాలలో మేమూ ఇకనుంచి లబ్ధి పొందగల్గుతాము.

-రాములు, హమాలి

# ప్రాథమిక హక్కులను రాజ్యాంగంలో ఎక్కడ పొందుపరిచారు?


## ప్రాథమిక హక్కులు

1. మానవుడు సంపూర్ణంగా, పరిపూర్ణంగా సర్వతోముఖాభివృద్ధి చెందడానికి ఏవి ఉపయోగపడతాయి?
ఎ) ప్రాథమిక హక్కులు బి) ప్రాథమిక విధులు
సి) ఆదేశిక సూత్రాలు డి) ఏదీకాదు
2. ఒక రాజ్యం లక్షణం, స్వభావం అది ప్రజలకు అందించే హక్కుల ఆధారంగా తెలుస్తుందని ఎవరు పేర్కొన్నారు?
ఎ) మహాత్మాగాంధీ బి) నెహ్రూ
సి) హెచ్.జె.లాస్కీ డి) జె.డబ్ల్యూ.గార్నర్
3. ప్రాథమిక హక్కులు సాధారణ చట్టాల కంటే అత్యున్నతమైనవి అని పేర్కొన్న సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి?
ఎ) హెచ్.జె.కానియా బి) కె.జి.బాలకృష్ణన్
సి) పతంజలిశాస్త్రి డి) ఎవరూ కాదు
4. జాతీయ ఉద్యమ కాలంలో 'స్వరాజ్' అనే బిల్లును (1895) ప్రతిపాదించి అందులో భారతీయులకు 'వాక్, భావ ప్రకటన' స్వేచ్ఛలను అందించాలని తొలిసారి డిమాండ్ చేసింది?
ఎ) అనిబిసెంట్ బి) మహాత్మాగాంధీ
సి) సర్దార్ వల్లభాయ్ పటేల్ డి) తిలక్
5. 1925లో 'Common wealth of India' అనే బిల్లును ప్రతిపాదించి అందులో బ్రిటిష్ రిపబ్లిక్ కన్నకు అందించిన హక్కులను భారతీయులకు కూడా ఇవ్వాలని డిమాండ్ చేసింది ఎవరు?
ఎ) అనిబిసెంట్ బి) బాలగంగాధర్ తిలక్
సి) గాంధీ డి) సర్దార్ వల్లభాయ్ పటేల్
6. భారతీయులకు ప్రాథమిక హక్కులు కల్పించాలని ఏ సమావేశంలో భారత జాతీయ కాంగ్రెస్ (1931) తొలిసారిగా డిమాండ్ చేసింది?
ఎ) మద్రాస్ సమావేశం బి) కరాచీ సమావేశం
సి) కలకత్తా సమావేశం డి) ఏదీకాదు
7. 1935 భారత ప్రభుత్వ చట్టంలో కొన్ని ప్రాథమిక హక్కులను బ్రిటిషర్లు భారతీయులకు అందిస్తుండగా అడ్డుకొన్నవారు?
ఎ) మింటో - మార్లే బి) మాంటెగ్ - చెమ్స్‌ఫర్డ్
సి) లార్డ్ రీడింగ్ - సర్‌జాన్ సైమన్
డి) గాంధీ - అంబేద్కర్
8. 1944-45లో ప్రాథమిక హక్కుల పరిశీలనపై జాతీయ కాంగ్రెస్ ఎవరి అధ్యక్షతన ఒక సమన్వయ సంఘాన్ని ఏర్పాటు చేసింది?
ఎ) సర్ తేజ్‌బహదూర్ సప్రూ బి) పటేల్
సి) అనిబిసెంట్ డి) బాలగంగాధర్ తిలక్
9. రాజ్యాంగ పరిషత్తు ఎవరి అధ్యక్షతన ప్రాథమిక హక్కుల సలహా సంఘాన్ని ఏర్పాటు చేసింది?
ఎ) జె.బి.కృపలాని బి) బి.ఎన్.రావ్
సి) నెహ్రూ డి) సర్దార్ వల్లభాయ్ పటేల్
10. ప్రాథమిక హక్కుల సలహా సంఘాన్ని రాజ్యాంగ పరిషత్తు ఎప్పుడు ఏర్పాటు చేసింది?
ఎ) 1946 బి) 1947 సి) 1948 డి) 1949
11. ప్రాథమిక హక్కుల సలహా సంఘంలో సభ్యుల సంఖ్య?
ఎ) 54 బి) 64 సి) 55 డి) 65
12. ప్రాథమిక హక్కుల ఉపసలహా సంఘం అధ్యక్షుడు?
ఎ) బి.ఎన్.రావ్ బి) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్
సి) కె.ఎం.మున్షీ డి) జె.బి.కృపలాని
13. ప్రాథమిక హక్కులను రాజ్యాంగ నిర్మాతలు ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
ఎ) అమెరికా బి) రష్యా సి) ఫ్రాన్స్ డి) ఐర్లాండ్
14. ప్రాథమిక హక్కులను రాజ్యాంగంలో ఎక్కడ పొందుపరిచారు?
ఎ) 1వ భాగం 1-4 ఆర్టికల్స్
బి) 2వ భాగం 5-11 ఆర్టికల్స్
సి) 3వ భాగం 12-35 ఆర్టికల్స్
డి) 4వ భాగం 36-51 ఆర్టికల్స్
15. జాతీయ అత్యవసర పరిస్థితుల్లో ప్రాథమిక హక్కులను తాత్కాలికంగా రద్దు చేసే అధికారం ఎవరికి ఉంది?
ఎ) పార్లమెంట్ బి) రాష్ట్రపతి
సి) సుప్రీంకోర్టు డి) కేంద్ర ప్రభుత్వం
16. ఏ ప్రాథమిక హక్కు ఐదు అధికరణలను కలిగి ఉంది?
ఎ) సమానత్వపు హక్కు
బి) స్వాతంత్ర్యపు హక్కు
సి) మతస్వాతంత్ర్యపు హక్కు
డి) పీడనాన్ని నిరోధించే హక్కు
17. రాజ్యాంగం పౌరుడికి కల్పించిన ప్రాథమిక హక్కులు ఎన్ని?
ఎ) 5 బి) 6 సి) 7 డి) 8
18. ఆస్తి హక్కును ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా ప్రాథమిక హక్కుల జాబితా నుంచి తొలగించారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ చట్టం
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ చట్టం
సి) 1956, 7వ రాజ్యాంగ సవరణ చట్టం
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ చట్టం
19. ప్రస్తుతం ఆస్తిహక్కును చట్టబద్ధమైన హక్కుగా మారుస్తూ ఏ అధికరణంలో పొందుపరిచారు?
ఎ) 31వ అధికరణం బి) 31(ఎ)వ అధికరణం
సి) 300వ అధికరణం డి) 300(ఎ)వ అధికరణం



కొమ్ము సుందర్‌రాజు

## జనరల్ స్టడీస్ - ఇండియన్ పాలిటీ




20. ఏ అధికరణం భారత పౌరులకు ఆరు రకాల ప్రాథమిక స్వేచ్ఛలను ప్రసాదిస్తుంది?
ఎ) 14వ అధికరణం బి) 17వ అధికరణం
సి) 19వ అధికరణం డి) 21వ అధికరణం
21. వాక్, భావప్రకటన స్వేచ్ఛలను ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 19(1-ఎ) బి) 19(1-బి) సి) 19(1-సి) డి) 19(1-డి)
22. చలనచిత్రాలు, వార్తాపత్రికలు, నవలలు ఏ అధికరణం ద్వారా భావప్రకటన వ్యక్త పరచవచ్చు?
ఎ) 18వ బి) 19(1-ఎ) సి) 21వ డి) 21(ఎ)
23. జీవించే హక్కు గురించి తెలిపే అధికరణం?
ఎ) 19వ బి) 20వ సి) 21వ డి) 22వ
24. ఏ ఒక్క పౌరుడిని 'చట్టం పేర్కొన్న పద్ధతి మినహా' మరోవిధంగా అతడి జీవనానికి, స్వేచ్ఛకు భంగం కల్పించరాదు అని తెలిపే అధికరణం?
ఎ) 21వ బి) 22వ సి) 23వ డి) 24వ
25. 6-14 ఏళ్లలోపు బాలబాలికలకు ఉచిత, నిర్బంధ విద్యను అందించాలని తెలిపే అధికరణం?
ఎ) 20వ బి) 20(ఎ) సి) 21వ డి) 21(ఎ)
26. ఏ రాజ్యాంగ సవరణ ద్వారా 21(ఎ) ఆర్టికల్‌ని రాజ్యాంగంలో చేర్చారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
సి) 2001, 85వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ
27. నిర్బంధంలోకి తీసుకొన్న వ్యక్తిని 24 గంటల లోపు సమీప న్యాయస్థానం, న్యాయమూర్తి ముందు హాజరుపరచాలని తెలిపే అధికరణం?
ఎ) 20వ బి) 21వ సి) 22వ డి) 23వ
28. మానవ అక్రమ రవాణా, వెట్టిచాకిరి వంటి అమానుష చర్యలు నిషేధమని తెలిపే ప్రాథమిక హక్కు?
ఎ) సమానత్వపు హక్కు బి) స్వాతంత్ర్యపు హక్కు
సి) మతస్వాతంత్ర్యపు హక్కు
డి) పీడనాన్ని నిరోధించే హక్కు
29. అస్పృశ్యత నివారణను తెలిపే అధికరణం?
ఎ) 17వ బి) 18వ సి) 19వ డి) 20వ
30. అమల్లో ఉన్న చట్టాన్ని అతిక్రమించనిదే ఏ ఒక్క వ్యక్తిని దోషిగా పరిగణించరాదని తెలిపే అధికరణం?
ఎ) 19వ బి) 20వ సి) 21వ డి) 22వ
31. అత్యవసర పరిస్థితి కాలంలో సైతం రద్దుకాని అధికరణలు?
ఎ) 17, 18 బి) 19వ సి) 20, 21 డి) 23, 24
32. స్త్రీలు, బాలబాలికల అక్రమ రవాణా నిరోధక చట్టాన్ని ఎప్పుడు రూపొందించారు?
ఎ) 1956 బి) 1975 సి) 1986 డి) 2002
33. ప్రభుత్వం నిషేధించిన సంస్థలు, సంఘాలను ఏర్పాటు చేసుకోరాదని తెలిపే అధికరణం?
ఎ) 19(1-ఎ) బి) 19(1-బి) సి) 19(1-సి) డి) 19(1-డి)
34. భారతదేశంలో ప్రధాని మొదలుకొని సామాన్య పౌరుడి వరకు చట్టం దృష్టిలో అందరూ సమానులే అని తెలిపే అధికరణం?
ఎ) 14వ బి) 15వ సి) 16వ డి) 17వ
35. 'అస్పృశ్యత' పదాన్ని ఉపయోగించరాదని ఏ హైకోర్టు తీర్పు ఇచ్చింది?
ఎ) మద్రాస్ బి) మైసూరు
సి) బొంబాయి డి) ఢిల్లీ
36. ఆయుధాలు ధరించకుండా, శాంతియుతంగా సమావేశాలను ఏర్పాటు చేసుకొనే స్వేచ్ఛను ఏ అధికరణం ద్వారా కల్పించారు?
ఎ) 19(1-ఎ) బి) 19వ సి) 19(1-బి) డి) 19(1-డి)
37. ప్రతి పౌరుడు భారతదేశంలోని ఏ ప్రాంతం లోనైనా స్థిర నివాసం ఏర్పాటు చేసుకోవచ్చు. కానీ జమ్మూకశ్మీర్, గిరిజన ప్రాంతాల్లో స్థిర నివాసం ఏర్పాటు చేసుకోరాదు అని తెలిపే అధికరణం?
ఎ) 19(1-ఎ) బి) 19(1-సి) సి) 19(1-డి) డి) 19(1-ఇ)
38. మతవ్యాప్తి, మత అభివృద్ధికి ఖర్చు చేసిన వ్యయంపై పన్నులు చెల్లించనక్కరలేదు అని తెలిపే అధికరణం?
ఎ) 27వ బి) 28వ సి) 29వ డి) 30వ
39. మైనార్టీలు విద్యా సంస్థలను ఏర్పాటు చేసుకోవచ్చు అని తెలిపే అధికరణం?
ఎ) 30వ బి) 31వ సి) 31(ఎ) డి) 31(బి)
40. ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లినప్పుడు పౌరుడు ఏ అధికరణం ప్రకారం సుప్రీం కోర్టును ఆశ్రయించవచ్చు?
ఎ) 30వ బి) 31వ సి) 32వ డి) 33వ
41. ప్రాణరక్షణ గురించి తెలిపే ఆర్టికల్?
ఎ) 17వ బి) 19వ సి) 20వ డి) 21వ
42. ఆస్తి హక్కు(31వ అధికరణం)పై సవరణ, పరిమితులను విధించే అధికారం 368 అధికరణం ప్రకారం పార్లమెంట్‌కు లేదు అని సుప్రీంకోర్టు ఏ కేసులో తీర్పు ఇచ్చింది?
ఎ) గోలక్‌నాథ్ Vs పంజాబ్ (1967)
బి) కేశవానందభారతి Vs కేరళ(1973)
సి) మినర్వామిల్స్ Vs ఢిల్లీ(1980)
డి) ఎ.కె.గోపాలన్ Vs మైసూర్(1950)
43. నిర్బంధించిన వ్యక్తిని 24 గంటల్లోపు కోర్టుకు హాజరుపరిచే రిట్?
ఎ) హెబియస్ కార్పస్ బి) మాండమస్
సి) ప్రొహిబిషన్ డి) సెర్షియోరరీ
44. మత స్వేచ్ఛ గురించి తెలిపే అధికరణం?
ఎ) 23వ బి) 24వ సి) 25వ డి) 29వ
45. ఏ అధికరణం ప్రకారం బలహీన వర్గాలు తమ భాష, సంస్కృతులను పరిరక్షించుకోవచ్చు?
ఎ) 29వ బి) 30వ సి) 31వ డి) 32వ
46. పార్లమెంట్, శాసనసభలు రూపొందించే చట్టాలు ప్రాథమిక హక్కులకు విరుద్ధంగా ఉంటే అవి చెల్లవని తెలిపే అధికరణం?
ఎ) 12వ బి) 13వ సి) 14వ డి) 15వ
47. నేరం రుజువు కానిదే శిక్ష విధించరాదని తెలిపే అధికరణం?
ఎ) 19వ బి) 20వ సి) 21వ డి) 22వ
48. సాయుధ దళాల ప్రాథమిక హక్కులపై ఎవరు పరతులు విధిస్తారు?
ఎ) రాష్ట్రపతి బి) రక్షణశాఖ
సి) సుప్రీంకోర్టు డి) పార్లమెంట్
49. అర్హత లేకుండా పదవిలో కొనసాగడాన్ని నివారించే రిట్?
ఎ) హెబియస్ కార్పస్ బి) మాండమస్
సి) ప్రొహిబిషన్ డి) కో-వారెంట్
50. భారత రాజ్యాంగ చరిత్రలో స్వేచ్ఛ హక్కుకు సంబంధించి తొలి కేసు?
ఎ) ఎ.కె.గోపాలన్ Vs మైసూరు(1950)
బి) మేనకాగాంధీ కేసు(1978)
సి) గోలక్‌నాథ్ Vs పంజాబ్(1967)
డి) కేశవానందభారతి Vs కేరళ(1973)

### సమాధానాలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| 1) ఎ | 9) డి | 17) బి | 25) డి | 34) ఎ | 43) ఎ |
| 2) సి | 10) బి | 18) బి | 26) డి | 35) బి | 44) సి |
| 3) సి | 11) సి | 19) డి | 27) సి | 36) బి | 45) ఎ |
| 4) డి | 12) డి | 20) సి | 28) డి | 37) డి | 46) బి |
| 5) ఎ | 13) ఎ | 21) ఎ | 29) ఎ | 38) ఎ | 47) బి |
| 6) బి | 14) సి | 22) బి | 30) బి | 39) ఎ | 48) డి |
| 7) సి | 15) బి | 23) సి | 31) సి | 40) సి | 49) డి |
| 8) ఎ | 16) ఎ | 24) ఎ | 32) ఎ | 41) డి | 50) ఎ |
| | | | 33) సి | 42) ఎ | |

## ఉద్యోగాలు

### ఐఐఎస్ఇఆర్‌బి

భోపాల్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (ఐఐఎస్ఇఆర్‌బి)- నాన్ టీచింగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
**ఖాళీలు:** 10
**పోస్టులు:** డిప్యూటీ రిజిస్ట్రార్ 1, సీనియర్ సైంటిఫిక్ ఆఫీసర్ 1, సైంటిఫిక్ ఆఫీసర్ (ఫిజిక్స్) 1, మెడికల్ ఆఫీసర్ 1, టెక్నికల్ సూపరింటెండెంట్ (కంప్యూటర్ సైన్స్) 1, సైంటిఫిక్ సూపరింటెండెంట్ (బయాలజీ) 1, అసిస్టెంట్ ఇంజనీర్ (సివిల్) 1, టెక్నికల్ అసిస్టెంట్ 1, అసిస్టెంట్ సెక్యూరిటీ ఆఫీసర్ 1, ఆఫీస్ అసిస్టెంట్ (లీగల్) 1
**ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** సెప్టెంబరు 8
**వెబ్‌సైట్:** http://recruitment.iiserb.ac.in/IIS-ERB

### యూపీఎస్సీ

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు:** 54
**పోస్టులు - ఖాళీలు:** అసిస్టెంట్ డైరెక్టర్ - కెమిస్ట్రీ 1, అసిస్టెంట్ ఇంజనీర్ 3, స్పెషలిస్ట్ గ్రేడ్ 3 అసిస్టెంట్ ప్రొఫెసర్ 37, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ 6, డ్రిల్లర్ ఇన్‌ఛార్జ్ 5, లెక్చరర్ 2
**అర్హత:** పోస్టును అనుసరించి బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీ/ ఎంబిబిఎస్/ ఎండీ/ ఎమ్మెస్/ డీఎం/ ఎంసిహెచ్ ఉత్తీర్ణతతోపాటు సంబంధిత రంగంలో కనీసానుభవం ఉండాలి. **ఎంపిక:** రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
**ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** ఆగస్టు 31
**వెబ్‌సైట్:** www.upsconline.nic.in

### నీతి ఆయోగ్

నేషనల్ ఇన్‌స్టిట్యూషన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా ఆయోగ్ (నీతి ఆయోగ్)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు:** 173
**పోస్టులు - ఖాళీలు:** అడ్వైజర్/ సీనియర్ అడ్వైజర్ 7, జాయింట్ అడ్వైజర్ (ఫ్లెక్సీబుల్) 19, డిప్యూటీ అడ్వైజర్ (ఫ్లెక్సీబుల్) 19, సీనియర్ రీసెర్చ్ ఆఫీసర్ 28, రీసెర్చ్ ఆఫీసర్ (ఫ్లెక్సీబుల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ (ఫ్లెక్సీబుల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ 44
**అర్హత:** పోస్టును అనుసరించి పీజీ/ ఎంబిబిఎస్
**వయసు:** 26 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి
**ఎంపిక:** రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా
**దరఖాస్తుకు చివరి తేదీ:** ఆగస్టు 25, 2017
**వెబ్‌సైట్:** www.niti.gov.in



ఎంపీ కవిత, తదితరులు



గోల్కొండ కోటలో వేడుకకు హాజరైన ప్రముఖులు



జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్



ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్



రాజీవ్ శర్మ, సీపీ మహేందర్ రెడ్డి తదితరులు



వేదికపై ప్రసంగిస్తున్న సీఎం కేసీఆర్, చిత్రంలో డీజీపీ అనురాగ్ శర్మ, చీఫ్ సెక్రటరీ ఎస్‌పీ సింగ్



# జెండా ఊంఛా రహే హమారా..

## గోల్కొండలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

చారిత్రక గోల్కొండ కోటలో స్వాతంత్ర్య వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ముఖ్యమంత్రి కే. చంద్రశేఖరరావు జెండావిష్కరణ చేశారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, పలు విభాగాల అధిపతులు ఈ వేడుకకు హాజరయ్యారు.







గోల్కొండ కోటలో స్వాతంత్ర్య దినోత్సవానికి హాజరైన పలు విభాగాల అధిపతులు, ఎంపీలు జితేందర్ రెడ్డి, కేశవరావు, కేంద్ర మంత్రి దత్తాత్రేయ తదితరులు



విశిష్ట సేవా పురస్కారాలు సాధించిన ఐపీఎస్ అధికారులు సీవీ ఆనంద్, ప్రవీణ్‌కుమార్, వాకాటి కరుణ, ఎండీ షఫీవుల్లా, ఇతర అధికారులు





ఎర్రబెల్లి దయాకర్‌రావు, వినోద్, ఘంటా చక్రపాణి తదితరులు

# జాతీయ జెండాకు అవమానం

● సోమేశ్వర్‌లో ప్రైవేటు పాఠశాలలో సగానికి జెండా ఆవిష్కరించిన వైనం



సగం వరకు ఆవిష్కరించి వదిలేసిన జాతీయ జెండా

**బాన్సువాడ :** మండలంలోని సోమేశ్వర్ గ్రామంలో జాతీయ జెండాకు అవమానం జరిగింది. గ్రామంలో లిబర్టీ పాఠశాలలో మంగళవారం 71వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని పాఠశాలలో జాతీయ జెండాను పాఠశాల ప్రిన్సిపాల్ సాయిలు ఆవిష్కరించారు. కాగా జాతీయ జెండాను పూర్తిగా ఎగురవేయకుండానే జెండా కర్రకు సగం వరకే ఎగురవేశారు. పాఠశాలలోని విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉన్నప్పుడే జాతీయ జెండాను సగం వరకు ఆవిష్కరించి వెళ్లిపోయారు. జాతీయ జెండాను చూసిన వారంత పాఠాశాల సిబ్బందిపై పనితీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జాతీయ జెండాను అవమానించిన పాఠశాల ప్రిన్సిపాల్‌పై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరారు.



వందన సమర్పణ చేస్తున్న దృశ్యం

# 'ఆంధ్రజ్యోతి'లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లి మండలం ధర్మారం(బి) గ్రామంలో గల 'ఆంధ్రజ్యోతి' యూనిట్ కార్యాలయంలో మంగళవారం 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు సంబరంగా జరిగాయి. నిజామాబాద్ యూనిట్ ఎడిషన్ ఇన్‌చార్జ్ గుడ్ల సంజీవ్ కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ వేడుకల్లో నిజామాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ సంపత్‌రావు, ఏడీవీటీ ఇన్‌చార్జి రాజేశ్వర్, సబ్ ఎడిటర్లు ఎన్‌వీ రావు, ప్రభాకరరావు, ప్రింటర్ రవి, ఎడిటోరియల్ అసిస్టెంట్ రవి, స్టోర్స్ ఇన్‌చార్జి భూమేష్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



జెండాను ఆవిష్కరిస్తున్న ఎడిషన్ ఇన్‌చార్జ్ సంజీవ్ కుమార్

# ఘనంగా మువ్వన్నెల పండుగ

● వాడవాడలా రెపరెపలాడిన త్రివర్ణ పతాకం

● ఉత్తమ సేవలు అందించిన అధికారులకు ప్రశంస పత్రాలు

**కామారెడ్డి:** కామారెడ్డి జిల్లా కేంద్రంలో మంగళవారం 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని ఇందిరా గాంధీ స్టేడియంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఉదయం 9 గంటలకు కామారెడ్డి హౌజింగ్ బోర్డు కాలనీలోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద ప్రభుత్వ విప్ గంపగోవర్దన్, జహీ రాబాద్ ఎంపీ బీబీపాటిల్, జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్ షిండే, ఎన్‌డీసీసీ చైర్మన్ ఎం.కె. ముజీబుద్దీన్, కలెక్టర్ సత్యనారాయణ, ఎస్పీ శ్వేతారెడ్డి, జేసీ సత్తయ్య, డీఆర్వో మణిమాలతో పాటు మున్సిపల్ చైర్ పర్సన్ పిప్పిరి సుష్మ, మార్కెట్ కమిటీ చైర్మన్ గట్టుగోని రాజమణిగోపిగౌడ్, ఎంపీపీ లద్దూరి మంగమ్మలక్ష్మీపతి, స్థానిక కౌన్సిలర్ రేణుకలు, వివిధ శాఖల జిల్లా అధికారులు పువ్వులు చల్లి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ అమరుల త్యాగాలు వెలకట్టలేమని అన్నారు. అనంతరం ఇందిరా గాంధీ స్టేడియంలో నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకల్లో ప్రభుత్వ విప్ పాల్గొన్నారు.

● **జెండాను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్..**

ఇందిరా గాంధీ స్టేడియంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ప్రభుత్వ విప్ గంపగోవర్దన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కలెక్టర్ సత్యనారాయణ, ఎస్పీ శ్వేతా రెడ్డిలు ప్రభుత్వ విప్‌కు స్వాగతం పలికారు. జాతీయ జెండాను ప్రభుత్వ విప్ గంపగోవర్దన్ ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలాపించారు. అనంతరం ప్రత్యేక వాహనంలో సభాప్రాంగణంలో తిరిగి ఉత్సవాలకు హాజరైన వారికి అభివాదం చేశారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.

● **అలరించిన శకటాల ప్రదర్శన**

కామారెడ్డి ఇందిరా గాంధీ స్టేడియంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శకటాల ప్రదర్శన ఆకట్టుకుంది. మొదటగా వ్యవసాయ శాఖ జేడీఏ నాగేంద్రయ్య ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బందితో కలిసి శకటంతో వచ్చి ప్రదర్శించారు. అనంతరం జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ పీడీ చంద్రమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో డీఆర్‌డీఏ, ఐకేపీ అధికారులు, సిబ్బందితో శకటంతో ప్రదర్శన నిర్వహించారు. జిల్లాలో ఉపాధి హామీ ద్వారా చేపడుతున్న పనులు, ఉపాధి కల్పిస్తున్న కూలీల వివరాలను ప్రదర్శించారు. అనంతరం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మధుశ్రీ ఆధ్వర్యంలో వైద్యాధికారులు, సిబ్బందితో కలిసి రూబెల్ల వ్యాక్సిన్‌ను సద్వినియోగం చేసుకోవాలని శకటం ద్వారా వివరించారు. అనంతరం జిల్లా విద్యా శాఖ అధికారి మదన్‌మోహన్ ఆధ్వర్యంలో విద్యాశాఖ అధికారులు, సిబ్బందితో కలిసి జిల్లాలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, దుస్తుల పంపిణీ వివరాలతో శకటాన్ని ప్రదర్శించారు. అటవీ శాఖ అధికారి విద్యా సాగర్‌రావు ఆధ్వర్యంలో అటవీ శాఖ అధికారులు, సిబ్బందితో కలిసి హరితహారంలో మొక్కలు నాటండి.. వాటిని సంరక్షించండి, చెట్లతోనే పర్యవరణ పరిరక్షణ లభిస్తుందనే నినాదాలతో శకటాన్ని ప్రదర్శించారు. నీటి పారుదల శాఖ ఈఈ బన్సిలాల్ ఆధ్వర్యంలో నీటి పారుదల శాఖ డీఈలు, ఏఈలు, సిబ్బందితో మిషన్ కాకతీయ పనుల వివరాలు, చెరువులు, కుంటల అభివృద్ధి అనే అంశాలను శకటం పై ప్రదర్శించారు. అనంతరం పంచాయతీ రాజ్ అధికారులు డీఈలు, ఏఈలు, కలిసి పంచాయతీ రాజ్ శాఖ ఆ ధ్వర్యంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణాల వివరాలతో శకటాన్ని ప్రదర్శించారు. మహిళ శిశుసంక్షేమ శాఖ పీడీ రాధమ్మ ఆధ్వర్యంలో శిశు సంక్షేమ అధికారులు, సీడీపీవోలు సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, విద్యార్థులతో కలిసి గర్భిణీలకు పౌష్టికాహారం, అంగన్‌వాడీ విద్యార్థులకు కలిపిస్తున్న సౌకర్యాల వివరాలను శకటం పై ప్రదర్శించారు. గ్రామీణ నీటి పారుదల శాఖ ఈఈ సిద్దిరాములు ఆధ్వర్యంలో డీఈలు, ఏఈలు మిషన్ భగీరథ పథకం వివరాలు ఇంటింటికి గోదావరి నీరు అనే నినాదంతో శకటాన్ని ప్రదర్శించారు.



అమరవీరుల స్థూపం వద్ద నివాళి అర్పిస్తున్న ఎంపీ బీబీ పాటిల్

● **అకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు..**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఇందిరా గాంధీ స్టేడియంలో 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా కామారెడ్డి హనుమాన్ మందిర్ హైస్కూల్ విద్యార్థులు జయ జయ భారత్ పాటతో త్రివర్ణ పతకాన్ని తలపించే విధంగా నృత్య ప్రదర్శనలు చేశారు. అనంతరం లయోల హైస్కూల్ విద్యార్థులు మాతరం .. వందే మాతరం అంటూ నృత్య ప్రదర్శనలతో అలరించారు. దోమకొండ కేజీవీబీ విద్యార్థుల నృత్యాలు అలరించాయి. అంగన్‌వాడీ పిల్లలు స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణతో ఆకట్టుకున్నారు. మాచారెడ్డి కేజీవీబీ విద్యార్థులు యోగా, కరాటే ప్రదర్శనలు ప్రదర్శించారు. విజ్ఞాన్ విద్యాలయ విద్యార్థులు దాండియా నృత్యాలతో ఆకట్టుకున్నారు. సాంస్కృతిక ప్రదర్శనలు చేసిన విద్యార్థులకు ప్రభుత్వ విప్ గంపగోవర్దన్, ఎంపీ బీబీపాటిల్, జుక్కల్ ఎమ్మెల్యే హన్మంత్‌షిందే, కలెక్టర్ సత్యనారాయణ, ఎస్పీ శ్వేతారెడ్డి, జేసీ సత్తయ్యలు మెమోంటో, ప్రశంసాపత్రాలను అందజేశారు. హనుమాన్ మందిర్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు నీలం లింగం మెమోంటోను ప్రభుత్వ విప్ చేతలు మీదుగా అందుకున్నారు.

● **అధికారులకు ప్రశంస పత్రాలు..**

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఇందిరా గాంధీ స్టేడియంలో నిర్వహించిన 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన వివిధ శాఖల అధికారులకు, సిబ్బంది కి ప్రభుత్వ విప్ గంపగోవర్దన్, కలెక్టర్ సత్యనారాయణ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలను అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లా నుంచి వివిధ శాఖలకు చెందిన నలుగురు ఉత్తమ సేవలు అందించడంతో వారికి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ విప్ ప్రశంసాపత్రాలతో పాటు నగదును అందజేశారు. వివిధ రంగాల్లో అత్యుత్తమ సేవలు అందించిన వారికి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన జిల్లా స్థాయి అవార్డులకు జిల్లా నుంచి నలుగురు ఉద్యోగులు గ్రూప్-1 అధికారి విభాగంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ జి.చంద్రమోహన్‌రెడ్డి, గ్రూప్-2 విభాగంలో డిప్యూటీ మండల రెవెన్యూ అధికారి(సివిల్ సప్లయ్) జంగం బాల్‌రాజు, గ్రూప్-3 విభాగంలో సీపీవో కార్యాలయ డిప్యూటీ స్టాటిస్టికల్ అధికారి శివకుమార్‌లు కామారెడ్డిలో ప్రశంసా పత్రాలను అందుకున్నారు. గ్రూప్-4 విభాగంలో కామారెడ్డి జిల్లా బాన్సువాడ ఆర్డీవో కార్యాలయ ఆఫీసు సబార్డినేట్ గంగయ్య హైదరాబాద్‌లోని గోల్‌కొండ కోటలో సీఎం కేసీఆర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలతో ఆకట్టుకున్న ఆయా పాఠశాలల విద్యార్థులకు ప్రభుత్వవిప్ గోవర్దన్, ఎంపీ బీబీ పాటిల్, కలెక్టర్ సత్యనారాయణ మెమోంటాలను అందచేశారు.